# కర్నూలు | నంద్యాల వార్త

3 మార్చి , 2025 సోమవారం పేజీలు 4


## మంత్రాలయానికి.. ఐటి కంపెనీలు తీసుకురండి..

- రాష్ట్ర విద్యా, ఐటిశాఖ మంత్రిని కోరిన మంత్రాలయం బిజేపి అధ్యక్షులు విష్ణు..



**కోసిగి, మార్చి 2, ప్రభాతవార్త**
జిల్లాలోనే అత్యంత వెనుకబడిన నియోజకవర్గమైన మంత్రాలయంలో ఐటి కంపెనీలను తీసుకువచ్చి నిరుద్యోగులకు భృతి కల్పించాలని మంత్రాలయం నియోజకవర్గం బిజేపి అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి రాష్ట్ర విద్యా, ఐటిశాఖ మంత్రి నారాలోకేష్‌ను కోరారు..ఇటీవల మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి గురుసార్వభౌమోత్స వాలకు ముఖ్య అతిధిగా నారా లోకేష్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా నారా లోకేష్‌ను బిజేపి అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి ఆత్మీయంగా కలిసారు.మంత్రాలయం నియోజకవర్గం పరిధిలోని నాలుగు మండలాల్లో అక్షరాస్యత చాలా తక్కువగా ఉందని, ముఖ్యంగా నిరుద్యోగులు అధికంగా ఉన్నారని,వీరందరిని ఆదుకునే నిమిత్తం ఐటి కంపెనీలను మంత్రాలయం నియోజకవర్గంలో ఏర్పాటు చేయాలని కోరారు.. ముఖ్యంగా అక్షరాస్యతను పెంచేందుకుఅవసరమైన విద్యారంగ సంస్థలను బలోపేతం చేసేందుకు ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలన్నారు..ఈ ప్రాంతం నుండి ఎక్కువగా ప్రజలు వలసలువెళ్తున్నారని, ఈ వలసలుఆపి ఇక్కడనే వీరికి ఉపాధి పనులు కల్పించాలన్నారు. సచివాలయాల్లో సిబ్బంది కొరతను తీర్చి పూర్తిస్థాయిలో సిబ్బందినినియమించి ప్రభుత్వ సేవలను ప్రజలకు సత్వరమే అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు..నియోజకవర్గం అభివృద్ధికి నిదులు కేటాయించి మంత్రాలయంలోప్రగతిని పరుగులెత్తించాలని కోరారు..రైతులకు అవసరమైన సాగునీటిని సక్రమంగా అందించి, రబీ పంటలకు సైతం నీరు అందేలా చర్యలు తీసుకోవాలనికోరారు..ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని వెంటనే మంత్రాలయం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని విష్ణువర్ధన్‌రెడ్డి కోరారు..ఇందుకు నారా లోకేష్ సానుకూలంగా స్పందించి అభివృద్ధి విషయంలో వెనుకడుగు వేయబోమని తప్పకుండ మంత్రాలయం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారని బిజేపిఅధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు..

## విద్యార్థి జీవితంలో చదువుతో పాటు క్రీడలు ఒక అంతర్భాగం





**కర్నూలు విద్య, మార్చి 2, ప్రభాతవార్తః**
నిరంతర క్రీడల్లో పాల్గొనే వ్యక్తి శారీరక, మానసిక వృద్ధి సాధించడమే కాకుండా ఆత్మవిశ్వాసం పెరుగుతుందని స్కూల్ ఏజీఎం రమేష్‌కుమార్ తెలిపారు. స్థానిక ఎలుకూరు బంగ్లా నారాయణ పాఠశాల అవరణలో ఆదివారం నారాయణ ప్రీమియర్ లీగ్ (ఎన్‌పిఎల్) క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభించారు. పోటీలకు స్కూల్ ఏజీఎం రమేష్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ఎన్ పి ఎల్ క్రీడాజ జెండాను ఎగురవేసి క్రీడాజ్యోతిని వెలిగించి కోలాహలం నడుమ అతిథులు క్రీడాపోటీలను ప్రారంభించారు. ఈసందర భంగా అతిథులు మాట్లాడుతూ క్రీడల్లో భాగస్వామ్యమం అయినప్పుడు విద్యార్థులు చదువువైపు అసక్తి చూపిస్తారని గుర్తించిన నారాయణ యాజమాన్యం చదువుతో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం గర్వించదగ్గవిషయం అన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ప్రిన్సిపాల్ అన్వర్ బాష, రామాంజనేయులు, శ్రీనివాస్‌రెడ్డి, ఈ చాంప్స్ కో-ఆర్డినేటర్ కౌసర్ జహ, ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.



## దోబూచులాటలో.. ఆహార సలహా సంఘాలు..!

ప్రతి ఒక్కరికి సక్రమంగా రేషన్ బియ్యంతో పాటు.. పలు వస్తువులు వినియోదారులకు అందించడంలో ఎక్కడా అక్రమాలు జరగరాదనే ఉద్ధేశ్యంతో గతంలో ప్రభుత్వం ఆహార సలహా సంఘాలను ఏర్పాటు చేసింది.. ఇవి ప్రతి నెల రేషన్ పంపిణిని పర్యవేక్షించాల్సి ఉంటుంది.. అలాగే సమావేశాలు నిర్వహించిసలహాలు, సూచనలు చేయాలి.. గతంలో తెదేపా ప్రభుత్వం వీటిని ఏర్పాటు చేసి అక్రమ రవాణాను నివారించేందుకు కృషి చేసింది.. అయితే వైకాపావచ్చిన తరువాత ఈ ఆహార సలహా సంఘాల ఊసే కనిపించలేదు..దీంతో ఈ సలహా సంఘాలు కనుమరుగయ్యాయని చెప్పవచ్చు.. ఇక పోతే గతప్రభుత్వం హయాంలో ఒక్క సమావేశం కూడా నిర్వహించలేదు.. దీంతో ఈ సంఘాలు కనుమరుగయ్యాయి.. ఈ నేపథ్యంలో రేషన్ పంపిణీ వ్యవస్తఅస్థవ్యస్థంగా మారిందని చెప్పవచ్చు..ముఖ్యంగా మార్కెట్లో సరుకుల తూకాల్లో తేడాలు, హోటళ్లలో ఆహార పదార్థాల కల్తీమయం, చౌకధరల దుకాణంలో సక్రమంగా కార్డుదారులకు అందని బియ్యం ఇలా ఒకటేమిటి అనేక రూపాల్లో వినియోగదారులు మోసపోతున్నారు.. ఆహార సలహా సంఘానికిచైర్మన్‌గా మండల తహాశీల్దార్ వ్యవహరిస్తారు..సభ్యులుగా ఎంపిపి, జెడ్‌పిటిసి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వినియోగదారుల సంఘాలు, వివిధపార్టీల ప్రతినిదులు ఉంటారు.. ఆహార సలహా సంఘం ప్రతి మూడు నెలలకొకసారి సమావేశమై ధరల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించినిర్ణయాలు తీసుకుని అమలు చేయాల్సి ఉంటుంది.. అయితే అధికారులు పట్టించుకోకుండా ఆహార సలహా సంఘాలను నిర్వీర్యం చేసారు..



- ఆహార సలహా సంఘాలు కనుమరుగు..
- పారసరఫరాల్లో పెరుగుతున్న అక్రమాలు..
- మార్కెట్లో యథేచ్ఛగా కల్తీ విక్రయాలు..
- వినియోగదారుల నిలువు దోపిడి..
- అధికారుల్లో కొరవడిన పర్యవేక్షణ..





**కోసిగి, మార్చి 2, ప్రభాతవార్త**
రేషన్ సరుకుల్లో లోపించిన పర్యవేక్షణ: రేషన్ దుకాణాల్లో కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి బియ్యంతో పాటు కందిపప్పు, గోధుమలు, కారంపొడి, ఆయిల్, ఉప్పు, చింతపండు, కిరోసిన్, చక్కెర తదితర వస్తువులను పంపిణీ చేసేవారు.. అయితే గత ప్రభుత్వం అంటే వైకాపాలో మాత్రం కార్డుదారులకు కేవలం బియ్యం అప్పుడప్పుడు చక్కెర, కందిపప్పు మాత్రమే అందించారు.. వీటిని సైతం పూర్తి స్థాయిలో అందించడం లేదు.. రేషన్ సరుకుల పంపిణీలో కార్డుదారుల ఇబ్బందులను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదించాల్సిన ఆహార సలహా సంఘాల జాడ లేకపోవడంపై ప్రజలు మండిపడుతున్నారు.. ఇప్పటికైనా అధికారులు ఆహార సలహా సంఘాలను ఏర్పాటు చేసి అవి సక్రమంగా పనిచేసే విధంగా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది..

**అధిక ధరలకు విక్రయాలు:**
పలువురు వ్యాపారులు నిత్యావసర వస్తువులకు కృత్రిమ కొరతను సృష్టించి అధిక ధరలకు వస్తువులను విక్రయిస్తున్నారు.. నాణ్యత ప్రమాణా లను గాలికి వదలేసి నాసిరకం సరుకులు అంటగడుతున్నారన్న ఆరపణలు ప్రజల్లో వినపడుతున్నాయి.. ప్రభుత్వం ప్రజాపంపిణి వ్యవస్థ ద్వారా గోదాముల నుండి రేషన్ షాపులకు సరఫరా అవుతున్న సరుకుల్లో తరుగు ఉంటుందని రేషన్ డీలరు ,, మధ్యాహ్న భోజన నిర్వాహకులు వాపోతున్నారు.. వీటి నియంత్రణకు జిల్లాలో ఎక్కడా ఆహార సలహా సంఘం కానరావడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి గతంలో తమ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆహార సలహా సంఘాలను పునరుద్ధరించాలని కోరుతున్నారు..

## ఘనంగా బసవేశ్వరస్వామి రథోత్సవం..!

- అశేష భక్తజనం మధ్యన ముందుకు కదిలిన రథ చక్రాలు

**హాలహర్వి, మార్చి02, ప్రభాతవార్త;**
మండలంలోని జె.హొసళ్లి గ్రామంలో ఆదివారం శ్రీ పట్టదస్వామి రథోత్సవ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. రథోత్సవ ఉత్సవాల సందర్భంగా స్వామివారికి ఆకుపూజలు, పంచామృతాభిషేకం, జలాభిషేకం తదితర విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి నందికోలు, ఖడ్గ ప్రదర ్శ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులను పల్లకిలో ఊరేగించారు. ఆలయ పూజారి వీరయ్యస్వామి రథోత్సవానికి పూజలు నిర్వహించి, ఉత్సవమూర్తులను రథంపై ప్రతిష్టించారు. భక్తుల జయ జయ ధ్వనులతో స్వామివారి రథ చక్రాలు ముందుకు కదిలాయి. ఎందురు బసవన్న గుడి వరకు రథాన్ని లాగి అక్కడ స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి తిరిగి రథాన్ని యధాస్థానానికి లాగారు. ఉత్సవాలను తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు స్వామివారికి ్రపత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల కోసం ఆలయ కమిటీ వారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా హాలహర్వి ఎస్ఐ చంద్ర బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, గ్రామస్తులు సిద్ధుస్వామి, వీరేష్, సోమన్న పాల్గొన్నారు.



## శ్రీమఠంలో కొనసాగుతున్న గురువైభవోత్సవాలు

- ముఖ్య అతిథిగా హాజరయిన కేంద్రమంత్రి
- అలరించిన దాసవాణి కార్యక్రమం
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు






**మంత్రాలయం, మార్చి 2,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో గురువైభవోత్సవాలు జోరుగా కొనసాగుతున్నాయి.ఈ ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు అయిన ఆదివారం శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో స్వామివారిబృందావనానికి విశేష పూజలు నిర్వహించారు. సుప్రభాతసేవ, నిర్మల విసర్జనసేవ, రాయర పాదపూజ,అష్టోదకం, కనకాభిషేకం, పల్లకిసేవ, మూల రాముల పూజలు నిర్వహించారు.ఈ ఉత్సవాలకు కేంద్ర రైల్వేశాఖమంత్రి సోమన్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అంతకుముందు మంత్రికి ఎసబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్ ఎస్వాగతం పలికారు.అదేవిధంగా వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయ ప్రకారం స్వాగతం పలికారు. అనంతరం మంత్రికి పీఠాధిపతి చేతులమీదుగా శ్రీ రాఘవేంద్రస్వామి ప్రశస్తి అవార్డును అందజేశారు.శ్రీమఠం ప్రాకారంలో స్వామివారిని చెక్క,వెండి,స్వర్ణ రథాలపై ఉంచి అశేష భక్తులమధ్య ఊరేగించారు.సాయంత్రం బెంగళూరు పట్టణానికి చెందిన కుమారి అదితి బృందంవారు చేసిన దాసవాణి కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది.ఈ ఉత్సవాలకు ఏపినుండే కాక తెలంగాణ,కర్ణాటక, మహారాష్ట్ర,తమిళనాడు తదితర రాష్ట్రాలనుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు.ఈ కార్యక్రమంలో ఏఏఓ మాధవశెట్టి,మేనేజర్ వెంకటేష్‌జోషి,జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి,అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి,సురేష్ కోణాపూర్, పిఆర్ఓ వ్యాసరాజాచారి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిస్కార వేదిక

**నంద్యాల,మార్చి 2,ప్రభాతవార్తప్రతినిధి**
ఈ నెల 3వ తేది అంటే నేడు సోమవారము నంద్యాల పట్టణంలోని కలెక్టరేట్‌లోని పిజిఆర్‌యస్‌హాలులో ప్రజా పిర్యాదుల పరిస్కార వేదిక కార్యక్రమము ద్వారా ప్రజలనుండి విజ్ఞప్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా కలెక్టరు జి.రాజకుమారి అదివారము ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా సమస్యల పరిస్కారానికి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే ప్రక్రియను పబ్లిక్ గ్రీవియన్స్ రెడ్రెస్సల్ సిస్టం (పిజిఆర్‌యస్) ద్వారా చేపట్టడము జరుగుతుందని చెప్పారు. ప్రజల నుండి పిర్యాదులుస్వీకరించే పబ్లిక్ గ్రీవిన్సు రెడ్రెస్సల్ సిస్టం కార్యక్రమానికి ఈ నెల 3వ తేది ఉదయం 9.30నిమిషాలకు జిల్లా అధికారులందరూ హాజరు కావాలని అమె చెప్పారు.



## త్రాగునీటిలో కలుషితం లేదు..!

- : నీటి నమూనాల పరీక్ష అనంతరమే త్రాగునీటి సరఫరా
- : ఆందోళనలు చెందాలిన అవసరం లేదు
- : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా





**ఆత్మకూరు మార్చి2 ప్రభాతవార్త :**
శ్రీశైలం నియోజకవర్గం లోని ఆత్మకూరు పట్టణంలో నీలి తోట్ల వీధిలో త్రాగునీటి సరఫరాలో ఎలాంటి కలుషితం లేదని నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని నీలితొట్టివీధి, గొల్లపేట వీధుల్లో కలెక్టర్ తనిఖీ చేసి అధికారుల నుండి మరియు టిడిపి పట్టణ ప్రధాన అబ్దుల్లాపురం భాష నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతి చెందిన కుటుంబాలను పరామర్శించారు అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలో కొళాయిల ద్వారా సరఫరా అయ్యే త్రాగునీటిలో ఎలాంటి కలుషితం లేనట్లు ల్యాబ్ రిపోర్టులు వెల్లడించాయన్నారు. త్రాగునీటి పైప్ లైన్ల ద్వారా సరఫరా అయ్యే నీటి నమూనాలను ల్యాబ్ లకు పంపించి అన్ని పారామీటర్లలో పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ల్యాబ్ టెస్టుల్లో నీరు కలుషితమైనట్లు నిరూపణ కాలేదని కలెక్టర్ స్పష్టం చేశారు. నీరు కలుషితం లేదని ప్రజలు ఎలాంటి ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేసి రోగులను పరామర్శిస్తూ వైద్య సిబ్బంది 24 గంటల పాటు ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా డి సి హెచ్ హెచ్ జెఫ్రూల్లా ఆత్మకూరు వైద్యాధికారి సూపర్డెంట్ డాక్టర్ రాయుడు ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మరణించిన వ్యక్తులు ఇతర అనారోగ్య కారణాలవల్ల మృతి చెందారే తప్ప కలుషిత నీటి వల్ల కాదని కలెక్టర్ తెలిపారు ఆత్మకూరు మున్సిపాలిటీలో త్వరలోనే కొత్త పైపులైన్ల ద్వారా ప్రజలకు తాగునీరు అందించే విధంగా కృషి చేస్తామని వివరించారు ప్రజలకు జిల్లా అధికార యంత్రాంగం అన్నివేళలా పనిచేస్తుందని తెలియజేశారు వీరి వెంట ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి నాగజ్యోతి, నంద్యాల జిల్లా డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, తాసిల్దార్ రత్న రాధిక ఆర్ డబ్ల్యు ఎస్ ఏ.ఈ పకీరయ్య పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లు పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## నకిలీ.. లీలలు..!



- అక్షరాల తేడాతో నాణ్యతలేని ఉత్పత్తుల తయారీ
- కొన్ని షాపుల్లో తేది గడిచినపోయినా విక్రయాలు
- ఐఎస్ఐ బ్రాండ్ అంటు మోసాలు
- నిత్యవసర వస్తువులు మెడిసిన్ దుస్తులు ప్రతిఒక్కటి నకిలీ ఉత్పత్తుల విక్రయాలు
- తనిఖీలు చేయని ఫుడ్‌సేఫ్టీ అధికారులు

**ఆలూరు రూరల్, మార్చి2, ప్రభాతవార్త:**
ప్రభుత్వం కల్తీ ఉత్పత్తులు తయారీ, కల్తీ వస్తువుల విక్రయాలు చేపట్టకూడదని చెబుతున్నప్పటికి కొందరు నకిలీ ఉత్పత్తులు తయారు చేయడంతోపాటు అధిక ధరలకు విక్రయాలు చేస్తుండడంతో వినియోగదారులు ఆ వస్తువులు కొనుగోలు చేస్తూ తీవ్రంగా మోసపోతూ అనారోగ్య పాలవుతూ ఆర్థికంగా కూడా నష్టపోతున్నారు. మార్కెట్‌లో రెండు అక్షరాల తేడాతో అదే పేరుతో ఉన్న నకిలీ ఉత్పత్తులను మార్కెట్‌లోకి అనేకంగా వస్తున్నాయి. కాగా కొన్ని బ్రాండ్లు పేర్ల చెబితే చాలు కళ్లు మూసుకుని కొనేయవచ్చని పిస్తోందని అంతటి నాణ్యత పాటిస్తుంటాయి. ఆ కంపెనీలకు చెందిన ఆహార పదార్థాలు, వేసుకునే దుస్తులు, బిస్కెట్లు, నూనెలు, మెడిసిన్, చెప్పులు, వాడుకునే ప్రతి వస్తువు ప్రతిదీ నాణ్యత లేకుండానే అనేక ఉత్పత్తులను తయారు చేస్తున్నారు. అందుకు తగ్గట్టుగా ధర కూడా ఎక్కువే ఉంటుంది. ఇక వీటిని వినియోగిస్తే ఉండే సౌకర్యం సాదాసీదా వాటికి ఉండదు. వినియోగదారులకు తమ మీద ఉండే నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ఆ కంపెనీల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిస్తున్నారు. కాబట్టి ఆయా బ్రాండ్లు కూడా ఏళ్లు గడిచినా తేడా రాకుండా అందుకే వినియోగదారులు తమకు ఇష్టమైన బ్రాండ్లను ఏమి ఆలోచించకుండానే కొనుగోలు చేస్తారు. వినియోగదారులు దుకాణదారుల పై ఉన్న నమ్మకంతో ఆలోచించకుండా కొనేస్తుంటారు. నకిలీ అనేవి గుర్తించడం కష్టమే. అలాగే డక్‌డేవ్ లెక్సలెగ్స అడగాడానికి అబిబాస్ అని ఒకేలా పలికే అక్షరాన్ని పేరులో చేర్చి అమ్మేస్తున్నారు. నకిలీ ఉత్పత్తి తయారీదారులు ఫోటోలో కనిపించేవన్నీ అవే. పనిగట్టుకుని చెబితే కాని అ పేర్లల్లో మార్పులు ఉన్నాయని గుర్తించలేకపోవడం ఈ తరహా నకిలీ ఉత్పత్తుల ప్రత్యేకత. ప్యాకేజీ కూడా అసలు బ్రాండ్‌కు ప్రింట్ తీసినట్లే ఉంటుంది. మరీ చదువు వచ్చిన వారే వీటిని గుర్తించకుండా ఉంటే ఇక చదువు రాని వాళ్ల సంగతి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దుస్తులు, షూలు, బ్యాగ్‌లు తరహా ఫ్యాషన్ ఉత్పత్తులను అమ్మే లాంటి కంపెనీలకు నకిలీవి అలాగే ఖోఖో కోలా, థమ్స్ అప్ ఇలాంటివేన్నో పుట్టుకొస్తున్నాయి. ఇలాంటి వాటిల్లో పేర్లలోనైనా తేడా ఉంటుందికాని కొన్నింట్లో పేరుని ప్యాకింగ్ మొత్తంగా కాపీ కొట్టి నకిలీవి తీసుకువస్తున్నారు. ఈ తరహా వాటిలో ఎలక్ట్రిక్ పరికరాల దగ్గర నుంచి ఔషధాల వరకు ఎన్నో వస్తున్నాయి. గత రెండు దశాబ్దాలుగా నకిలీ ఉత్పత్తుల విక్రయాలు వంద శాతంగా పెరుగుతున్నాయంటే వాటి జోరు అర్థం చేసుకోవచ్చు. కాబట్టి చాక్లెట్లు, సబ్బులు, డిటర్జెంట్ సబ్బులు, టూత్‌పేస్టులు ఇలా రకరకాల ఉత్పత్తులకు బ్రాండ్ల పేర్లు ఎన్నో ఉన్నాయి. ఒకసారి వాడిన తరువాత బాగుంటే ఆ కంపెనీ ఉత్పత్తులే కొనుక్కుంటాం. కాబట్టి ఇలాంటి బ్రాండ్లు మార్కెట్‌లో కొనేటప్పుడు వినియోగదారులు ఆలోచించి కొనాలని ఈ కారణంతో ప్రతి కంపెనీ తమ ప్యాకింగ్‌లో కనిపించే పేర్లను ఇతర సంస్థలకు భిన్నంగా చూడగానే గుర్తించేలా వినియోగదారులు తయారు చేస్తుంటాయి. అందుకే చదువురాని వారు కూడా ప్యాకింగ్ చూడగానే అది ఫలానా బ్రాండ్ అని గుర్తు పట్టేసి కొనేస్తుంటారు. నకిలీ ఉత్పత్తులు తయారుచేసి అమ్మేవారికి మంచి అవకాశంగా మారింది. అచ్చుగుద్దినట్లు కొల్గేట్ పేస్ట్, దాని స్పెల్లింగ్ తెలిసే ఉంటుంది కాని ఒకే ఒక అక్షరం తేడాతో అదే ప్యాకింగ్‌తో కొల్గేట్ పేస్ట్ పట్టి చూస్తే కాని అది నకిలీదని వినియోగదారులు కనుక్కోలేరు. ఇలా అనేకంగా ఉత్పత్తులు తయారుచేయడం విక్రయాలు చేయడం దుకాణదారులు సదరు షాప్ నిర్వాహకులు దుకాణలకు వచ్చే వినియోగదారులను బట్టి చదువుకున్న వారికి ఒక రకంగా చదువుకొని వారికి ఒక రకం నకిలీ ఉత్పత్తులు అందజేసి డబ్బులు దండుకుంటున్నారు. ఇలా ప్రతి వస్తువులు నకిలీ వస్తువు ఉండడంతో దుకాణదారులు మరియు ఏజెంట్లు తేలికగా విక్రయాలు చేస్తూ ప్రజల అనారోగ్యంపాలు కావడమే కాకుండా ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారని కొంత మంది వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నకిలీవి సప్లయ్ చేస్తున్న ఏజెంట్లతోపాటు విక్రయించే వారి పై చర్యలు తీసుకోవాలని నాణ్యతలేని ఉత్పత్తులు ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా అనారోగ్యంపాలు కావడమే జరుగుతుందని అంతేకాకుండా అలాగే కురవెళ్లి దగ్గర ఉడిపి హోటళ్లల్లో నకిలీ గోధుమ పిండి, ఇడ్లీ రవ్వ, సాంబారు పౌడర్ వాడి కర్ణాటక నుంచే ప్రయాణికులతోపాటు మంత్రాలయానికి వెళ్లే భక్తులను నిలువెత్తున ముంచుతున్నారని వారు ఆరోపించారు. అలాగే ఆలూరులో చైనీస్ ఫుడ్ సెంటర్లు నాణ్యత పాటించకపోవడంతోపాటు శుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని కొంత మంది వినియోగదారులు జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అన్నివర్గాలవారికి అనుకూలమైన బడ్జెట్

- రాష్ట్రన్యాయశాఖ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్



**నంద్యాల, మార్చి 2,ప్రభాతవార్త ప్రతినిధి**
కూటమిప్రభుత్వం అధికారం లోనికి వచ్చిన తర్వాత తొలి సారిగా అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్నివర్గాల వారికి అనుకూలంగా ఉందని రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్ కితాబునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివార ఆయన మాట్లాడుతూ గతవైకాపా హయాంలో దెబ్బతిన్న వ్యవస్థలను పునరుద్ధరిస్తూ సవాళ్లను అధిగమించి రాష్ట్రాన్ని పునర్మించేలా బడ్జెట్‌ను రూపొందించిన ఆర్థికశాఖ మంత్రి పయ్యావులకేశవ్, ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడులకు ధన్యవాదాలు తెలియజేశారు. పేద,మధ్య తరగతి వారికి అనుకూలంగా ఉండటంతో పాటు బిసి, ఎస్‌సి ,ఎస్‌టి, మైనార్టీలు, రైతుల కొనుగోలు శక్తి పెరగడంతో పాటు అసమానతలు అధిగమించేలా వికేంద్రీకరణకు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. 2014-19 మధ్య అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం మూలధన వ్యయం 59శాతం ఖర్చు చేస్తే, జగన్ పాలనలో మూలధన వ్యయం 60శాతానికి తగ్గిందని విమర్శించారు. ఎన్టీఆర్‌భరోసా, ఉపకారవేతనాలు, రహదారుల నిర్మాణం, తల్లికి వందనం, అన్నదాతసుఖీభవ పథకాలకు నిధులు విడుదల చేసి ప్రజలకు ప్రభుత్వం భరోసాకల్పించిందని ఫరూక్ వివరించారు.

ఎన్నికల ముందు రూపొందించిన మేనిఫెస్టో అమలుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. అర్చకులు, మౌజన్లు, ఇమాములకు గౌరవవేతనం, 26,437పోస్టులతో డిఎస్‌సి భర్తీని ప్రభుత్వం చేపడుతున్నదన్నారు. వ్యవసాయరంగానికి భారీగా నిధులు విడుదల చేసి మైక్రో ఇరిగేషన్‌కు పెద్దపీటవేసి పెండింగ్‌లో ఉన్న ధాన్యం బకాయిలు చెల్లించి అధికారంలోనికి వచ్చిన తర్వాత దాన్యం కోనుగోలు చేసి రైతులకు సకాలంలో రూ.7,564కోట్లు చెల్లించిందన్నారు. వైద్యరంగానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి ప్రజారోగ్యానికి పెద్దపీట వేసిందన్నారు. మహిళాసంక్షేమంతో పాటు విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు తల్లికి వందనం, సర్వేపల్లిరాధాక్రిష్ణ విద్యామిత్ర పథకం, డొక్కాసీతమ్మ మధ్యాహ్నం భోజనపథకం వంటి వాటికి ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసిల సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. గత బడ్జెట్‌తో పోలిస్తే బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీల సంక్షేమానికి నిధులు కేటాయించి వాటిని ఇతరవాటికి వినియోగించే అవకాశం లేకుండ చేసిందని మంత్రి ఫరూక్ వివరించారు.

# అటు ఎండలు ఇటు జ్వరాలు

- ఉష్ణోగ్రతతోపాటు పెరుగుతున్న వైరల్ ఫీవర్లు
- తలనొప్పి కండరాల నొప్పి నాలుక తడి ఆరిపోవడం
- డయేరియా వాంతుల లక్షణాలతో ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రుల్లో పెరుగుతున్న బాధితుల
- ఎండల్లో తిరిగేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యులు



**ఆలూరు రూరల్, మార్చి2, ప్రభాతవార్త:** ఎండలు ప్రజలను అల్లాడిస్తున్నాయి. ఉన్నట్లుండి ఉష్ణోగ్రతలు పెరగడంతో ఎటు చూసినా వైరల్ జ్వరాలతో బాధితులు కనిపిస్తున్నారు. వాంతులు, విరేచనాలు, ఒళ్లు నొప్పులు వంటి లక్షణాలతో సతమతమవుతున్నారు. ఒక్కొక్క క్లినిక్ వద్ద పది నుండి ఇరవై మందికి పైగా జ్వర పీడితులు ఉన్నట్లు తెలుతుపున్నారు. ప్రభుత్వాసుపత్రిలో ఓపీ కూడా కొన్ని రోజులు నుంచి పెరుగుతుంది. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రతిరోజు ఐదారు మంది జ్వర బాధితులను చూస్తున్నామని వైద్యులు తెలుపుతున్నారు. కండరాలు పట్టేయడం, సొమ్మసిల్లడం, నీరసించిపోవడం, చెమలు పట్టడం, నాలుక తడి ఆరిపోవడం, వాంతులు, విరేచనాలు, కళ్లు తిరగడం, తలనొప్పి తదితర లక్షణాలు వీరిలో ప్రధానంగా కనిపిస్తున్నాయని డాక్టర్లు చెబుతున్నారు. ఎండలో ఎక్కువగా తిరిగేవారు ఎక్కువగా ఈ జ్వరాల బారినపడుతున్నారని వారు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనాల పై తిరిగేవారు వేసవి జ్వరాల బారినపడే ముప్పు ఉందని వారు వివరించారు. రేకుల ఇళ్లల్లో, పై అంతస్తుల్లో ఉండేవారు, బసు ్సల్లో ప్రయాణం చేసేవారికి వేసవి ప్రభావానికి గురవుతున్నారని తెలుపుతున్నారు. పరిశుభ్రమైన నీరు తాగకపోతే ప్రమాదాలు కొని తెచ్చుకున్నట్లేనని వైద్యులు అంటున్నారు. హోటళ్లు, ఛాయ్ దుకాణాల్లో, బస్టాండ్ ఏరియాల్లో ఏ నీరు పడితే ఆ నీరు తాగడం వల్ల వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ఆహార విషయంలో ఆరోగ ్యకరమైన పదార్థాలను మాత్రమే తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు.

ఇలా చేయండి : ఎక్కువగా ఇంట్లో తయారుచేసే పండ్లు, రసాలు తీసుకోవాలి. నీరు, గ్లూకోజ్, జావా, మజ్జిగ, రాగి అంబలి, సగ్గు బియ ్యంతో చేసిన పానీయాలు తీసుకోవడం మంచిది. నీటి శాతం కోల్పోతున్నవారు తాగేనీరులో ఉప్పు, పంచదార వేసుకోని తాగాలి. ఉదయం 8గంటలకే బయటకు వెళ్లి పనులు ముగించుకోవాలని, అలాగే సాయంత్ర 6గంటలకు బయటకు రావాలని సూచిస్తున్నారు. ఎండలో తిరిగేవారు తప్పనిసరిగా టోపి, గొడుగు వంటి వాటిని ఉపయోగించాలి. వాంతులు, విరేచనాలు అవుతుంటే ఎక్కువగా నీరు తాగుతుండాలి, రోడ్డు పక్కన విక్రయించే ఆహారం తినకూడదు. అపరిశుభ్రమైన నీరు తాగకపోవడం మంచిది. మాంసం, గుడ్లు, నూనె పదార్థాల జోలికి వెళ్లకూడదు, వేడిగా, తాజాగా ఉండే ఆహార పదార్థాలు మాత్రమే తీసుకోవాలి. ప్రభుత్వాసుపత్రి జనరల్ డాక్టర్ షేక్ వసీద్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ ప్రధానంగా ఎండ వేడి, కలుషిత నీరు, ఆహారం తీసుకోవడం వల్ల వ్యాధులు వస్తాయన్నారు. ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటే వ్యాధుల రాకుండా చూసుకోవచ్చు న్నారు. వ్యాధులు వచ్చిన లక్షణాలు కనిపించిన వెంటనే ప్రభుత్వ వైద ్యశాలకు రావాలని ఆయన అన్నారు.

## సత్యనారాయణ మూర్తి (నాని) అక్రమ అరెస్టును ఖండించండి

-సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య



**కర్నూలు హాస్పిటల్, మార్చి 2, ప్రభాతవార్త:** గత ప్రభుత్వ హయాంలో జరిగిన విశాఖ ఎల్ జి పాలిమర్స్ కేసుకు సంబంధించి బాధితుల తరుపున పోరాడినందుకు అప్పటి ప్రభుత్వం అక్రమ కేసు పెట్టిందని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత గత ప్రభుత్వం పెట్టి అక్రమ కేసు ఎత్తివేస్తామని చెప్పారని నేడు దానికి విరుద్ధంగా విశాఖ పోలీసులు అత్యాత్సాహంతో నాన్ బెయిల్‌బుల్ వారెంట్ ఉందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తిని పోలీసులు అరెస్టు చేయడాన్ని అందరు ఖండించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య పేర్కొన్నారు. ప్రజా ధనాన్ని సహజ వనరులను దోపిడి చేస్తున్న వారందరు బయట తిరుగుతున్నారని వారిని వదలిపెట్టి ప్రజల కోసం పోరాడుతున్న నాయకులను అరెస్టు చేయడం సమంజసం కాదని జెవి సత్యనారాయణమూర్తిని తక్షణమే విడుదల చేసి అక్రమ కేసును ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## రాష్ట్ర పుర:నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన బర్జెట్

కోవెలకుంట్ల, మార్చి 2,ప్రభాతవార్త



రాష్ట్రంలో అబివృద్దిని ప్రజలకు అందించే అబివృద్ది సంక్షేమాన్ని సమపాల్లో సమన్వయం చేసుకుంటు రాష్ట్ర పునర్ నిర్మాణము కోసం ఏర్పాటు చేసిన బర్జెట్‌ను అర్థిక మంత్రి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కలిసి చూపొందించారని తెలుగు దేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి గడ్డం రామకృష్ణారెడ్డి చెప్పారు అదివారమురాష్ట్ర కార్యదర్శి గడ్డంరామకృష్ణారెడ్డి కోవెలకుంట్లలో విలేకర్లతో మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం అనాలోచిన రహితము గా చేసిన వాటిని సరిదిద్దుతూ వారి పెట్టిన అప్పులను కూడా తీర్చుతూ పాలన సాగిస్తున్నారని చెప్పారు శుక్రవారము మంత్రి పయావులకేశవ్ ప్రవేశపెట్టి బర్జెట్ అందిరికీ అమోద యోగ్యముగా ఉందని చెప్పారు. ఈ బర్జెట్ ఎంతో మందికి ప్రయోజన కరముగా ఉందని చెప్పారు. బడుగుబలహీనవర్గాలకు క ఊడా ఎంతో ప్రయోజన కరముగ ఆఉందనిచెప్పారు. దీని వల్ల రాష్ట్రం తిరిగి పునర:నిర్మాణము జరుగుతుందని చెప్పారు. ప్రతి రాష్ట్రంలో ఎపి అంటే అవహేళ చేస్తున్నారని రాజదాని లేని రాష్ట్రం అంటు ఎగతాళి చేస్తున్నారని చెప్పారు. ఈ 5సంవత్సరాల బాబు పాలనలో రాష్ట్రంఒక దిశ, దశతో రూపుదాల్చు ఉందనిచెప్పారు. చంద్రబాబు నాయకుడు ఏది చేసి దీర్ఘకాలిక ప్రసయోజనాల కోసం చేస్తాడని అన్నారు. అయన చేస్తు ప్రతి పని రాబోవు తరాల వారికి ప్రసయోజనము కలిగే విదముగా ఉంటుందని చెప్పారు

## 20వ వార్డు కౌన్సిలర్ రంగస్వామి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు ప్రారంభం

: వార్డు ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడుతాం



**ఆత్మకూరు మార్చి2 ప్రభాతవార్త:** వార్డు ప్రజల సమస్యలపై నిత్యం అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆరోగ్య స్థితిగతులపై ప్రత్యేక దృష్టి సారించి మున్సిపల్ అధికారుల ఆదేశాలతో ఆదివారం పట్టణంలోని 20వ వార్డు పరిధిలో వార్డు కౌన్సిలర్ రంగస్వామి ఆధ్వర్యంలో డ్రైనేజీ కాలువల పూడిక తీత పనులను ప్రారంభించారు ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో ప్రజల అనారోగ్యాలను దృష్టిలో ఉంచుకొని ప్రజా శ్రేయస్ కోసం వార్డు కౌన్సిలర్ గా తమ కర్తవ్యాన్ని ముందుకు తీసుకెళ్తామని అన్నారు వీరితోపాటు 8వ వార్డు కౌన్సిలర్ మిట్ట కందాల మహబత్తుల డ్రైనేజీ కాలువల పనులను పర్యవేక్షణ చేశారు వార్డు ప్రజల కోసం అన్ని విధాలుగా తమ సేవలు అందిస్తామని వివరించారు ముఖ్యంగా వార్డుల పరిధిలో నెలకొన్న సమస్యల్ని మున్సిపల్ అధికారుల సృష్టించి తీసుకొని వెళ్లి ప్రజల అవసరాల కోసం ప్రజా సేవకు ముందు ఉంటామని కొనియాడారు వేసవికాలంలో వార్డు ప్రజల దాహం తీర్చేందుకు కృషి చేస్తానని వార్డు కౌన్సిలర్ రంగస్వామి ప్రభాతవార్తతో తెలియజేశారు

## స్కూల్ యానివర్స్ డే పేరుతో పైసా వసూల్

- పాఠశాల ఒకటి పేర్లు రెండు




**పత్తికొండ,మార్చి 2,ప్రభాతవార్త:** పట్టణ సమీపంలో ఉన్న పాఠశాలలు చైతన్య స్కూల్, గార్డెన్ స్కూల్ యానివర్స్ డే పేరుతో విద్యార్థుల నుండి పాఠశాలల యాజమాన్యాలు పైసా వసూల్‌కు పాల్పడడంతో విద్యార్థులు అల్లాడిపోతున్నారు. పాఠశాలలో చేరాలంటేనే అధిక ఫీజులు చెల్లించాలి. ఇక పాఠశాలలో ఏ చిన్న కార్యక్రమం జరిగిన ఒక్కోక్క విద్యార్థి నుండి రూ.750 నుండి వెయ్యి రూపాయల వరకు వసూలు చేస్తున్నారని తల్లిదండ్రుల నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదంత తెలిసిన పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోక పోవడంతో పాఠశాలల యాజమాన్యాలు పంక్షన్ల పేరుతో లక్షల రూపాయలు విద్యార్థుల నుండి వసూలు చేస్తు అక్రమార్జనకు పాల్పడుతున్నారని ఇప్పటికైన సంభంధిత అధికారులు స్పంధించి ప్రైవేట్ పాఠశాలల దోపిడి నుండి పేద మధ్య తరగతి విద్యార్థులను కాపాడాలని పలు విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా పాఠశాల ఒకటే పేర్లు మాత్రం రెండు ఉండడం కొస మెరుపు.

## విద్యాప్రదాత, విద్యావేత్త రాయసం రత్నస్వామి మృతి

వెలుగోడు, మార్చి 2, ప్రభాతవార్త:




విద్యాప్రదాత, విద్యావేత్త, బహుప్రజ్ఞాశాలి, ఎస్ ఎన్ ఎస్ ఆర్ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాలల కరస్పాండెంట్, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఐటిఐ, ఆర్డీఎస్ స్వచ్చంద సంస్థ చైర్మన్, వృద్ధాశ్రమం స్థాపిత విద్యాకెరటం రాయసం రత్నస్వామి ఆదివారం నాడు మృతిచెందారు. నేడు వేల మంది ఆయన శిష్య బృందం దేశ విదేశాల్లో అనేక ఉన్నతమైన పదవుల్లో ఉన్నారంటే ఆయన అందించిన విద్య అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఆయన మృతికి వెలుగోడు పట్టణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు సభ్యులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తమ ప్రగాఢ సంతాపం తెలిబుచ్చి నివాళ్లు అరి ్పంచారు.

## కూటమి ప్రభుత్వం హామీలు అమలుకి మార్గ నిర్దేశ్యం చేసేలా బడ్జెట్

**తుగ్గలి,మార్చి 2,ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గురువారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు మార్గ నిర్దేశం చేసేలా ఉందని పత్తికొండ నియోజకవర్గం సమన్వయకర్త చిప్పగిరి రాజశేఖర్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతు 2025-26 రాష్ట్ర ఆర్థిక బడ్జెట్ సంక్షేమం, సుస్థిర అభివృద్దే లక్ష్యంగా ఉందని అందుకు అనుగుణంగా కేటాయింపులు ఉన్నాయని, గత ప్రభుత్వం రాష్ట్ర ఆరి ్థక పరిస్థితిని అస్తవ్యస్తం చేసిందన్నారు. దేశ ప్రధాని సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటి సి.ఎం.పవన్‌కళ్యాణ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణతో రెవెన్యూ లోటు,ద్రవ్యలోటు తగ్గించే చర్యలు చేపట్టిందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పంచాయితీరాజ్ శాఖకు పెద్ద ఎత్తున నిధులను, అన్నదాత సుఖీభవ,పేదలకు ఆరోగ్య భీమా,పింఛన్ల పెంపుదల,దీపం-2,పథకాలకు నిధులు కేటాయింపుతో పాటు మిగిలిన సూపర్ సిక్స్ పథకాల హామీలను తప్పకుండా అమలు చేస్తామని కూటమి ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపు ద్వారా నిరూపించుకుందని, తల్లికి వందనం పథకాన్ని మే నుంచి అమలు చేసేందుకు రూ.9.407 కోట్లను కేటాయించిదని, అన్నదాతలకు భరోసా నిచ్చేలా సంక్షేమం అభివృద్ది లక్ష్యంగా రూపొందించిన ఆర్థిక శాఖ మంత్రికి, రైతాంగానికి మేలుచేసే బడ్జెట్ ప్రవేశపెట్టిన వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడుకు, ఆర్థిక ప్రణాళిక శాఖ అధికారులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,

## జనసేన కార్యకర్తలకు అండగా ఉంటాం

- జనసేన ఐటి కో ఆర్డినేటర్ బోయ రంజిత్ కుమార్



**ఆలూరు రూరల్, మార్చి2, ప్రభాతవార్త:** జనసేన కార ్యకర్తలకు అండగా ఉంటామని జనసేన ఐటీ కో ఆర్డినేటర్ బోయ రంజిత్ కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని పెద్దహోతూరు గ్రామంలో జనసేన కార్యకర్త కటికె రంగస్వామికి ప్రమాదంలో కాలు విరిగిపోవడంతో ఆయన్ను పరామర్శించారు. ఆలూరు జనసేన ఇన్‌చార్జ్ వెంకప్ప, పార్టీ కార్యదర్శులు సీనియర్ కార్యకర్తలతో చర్చించి వారి కుటుంబానికి 50కేజిల బియ్యంతోపాటు నిత్యావసర సరుకులు రూ.9వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో వీరేష్, మహాదేవ్, హనుమేష్, సోమశేఖర్, బోయ శేఖర్, లింగన్న తదతరులు పాల్గొన్నారు.

## గోల్డ్‌మెడల్ సాధించిన చైతన్య స్వరూపిణిని అభినందించిన హోమ్ మినిస్టర్

ఇన్‌స్పెక్టర్ కర్నూలు హాస్పిటల్, మార్చి 2, ప్రభాతవార్త:



ప్రొహిబిషన్ ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు కుమార్తె కుమారి చైతన్య స్వరూపిణి సబ్ ఇన్‌స్పెక్టర్ (సివిల్ ) శిక్షణ పూర్తిచేసుకొని ఫైరింగ్‌లో గోల్డ్‌మెడల్ సాధించినందుకు ఆమెను హోం మినిస్టర్ అభినందిస్తు బంగారు పతకాన్ని బహుకరించారు. ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటూ వారి తల్లిదండ్రుల కృషిని అభినందించారు.

## ఎక్సైజ్‌ఎగ్జిక్యూటివ్ అపీసర్స్ అసోషియేసన్ సెక్రటరీటగా సందీప్ యాదవ్



**కోవెలకుంట్ల, మారి ్చ 2,ప్రభాతవార్త :** అంధ్రప్రదేశ్ ప్రొహిబీసన్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా కోవెలకుంట్ల స్టేసన్ యస్ఐ సందీప్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. అదివారం జరిగిన ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ అసోషియేషన్ ఎన్నికలు నిర్వహించారు ఇందులో కోవెలకుంట్ల స్టేషన్‌కు చెందిన యస్ఐ సందీప్ యాదవ్‌ను జనరల్‌సెక్రటరీ ఎన్నకున్నారు.

## ఛలో విజయవాడ రాష్ట్ర మహాధర్నాను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి.అంజిబాబు పిలుపు



**ఆదోనిలీగల్, మార్చి02, ప్రభాతవార్త;** ఆశావర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 6వ తేదీన చేపట్టే ఛలో విజయవాడ రాష్ట్ర మహాధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి.అంజిబాబు, కార్యదర్శి నాగేశ్వరరావు, పట్టణ కార్యదర్శి పి.ఎస్.గోపాల్, మండలాధ్యక్షులు వీరారెడ్డి, రామాంజనేయులు అన్నారు. ఈ మేరకు ఆదివారం స్థానిక రెవెన్యూ భవన్‌లో ఆశావర్కర్ల జిల్లా విస్తృత సమావేశం నిర్వమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 సంవత్సరంలో రాష్ట్ర నాయకత్వంతో రాష్ట్ర అధికారులు జరిపిన చర్చల్లో చేసుకున్న ఒప్పందాలను సంవత్సరం అవుతున్నా ఆశావర్కర్లకు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం కంటే మేము ఆశావర్కర్లకు మా ప్రభుత్వం వస్తే మేలు చేస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం తొమ్మిది నెలలైనా ఆశావర్కర్లకు కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందన్నారు. ఆశావర్కర్లతో ప్రభుత్వం వెట్టి చాకిరి చేయించుకుంటుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆశావర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికీ సామాజిక భద్రత కల్పించి రెగ్యులర్ చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆశావర్కర్ల సంఘం నాయకురాళ్లు జయలక్ష్మి, రాజేశ్వరి, సుహాసిని, లావణ్య, నాగవేణి, సుకన్య, శాంతమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌జిఓపై త్రిసభ్య కమిటీ సభ్యుల ఆగ్రహం

-సీజనల్ హాస్టల్ నిర్వహణపై ఆరా

-సక్రమంగా నిర్వహించకుంటే చర్యలు

-ఎం ఈఓ రాఘన్న, హెచ్‌ఎం లక్ష్మినారాయణ

**మంత్రాలయం,మార్చి 2,ప్రభాతవార :** ప్రభుత్వం తరుపున సీజనల్ హాస్టల్ ్స నిర్వహిస్తున్న ఎన్‌జిఓ మీనాకుమారిపై త్రిసభ్య కమిటీ సభ్యులు ఆదివారం ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని మాధవరం, రచ్చుమర్రి, బూదూరు గ్రామాలకు ప్రభుత్వం సీజనల్ హాస్టల్ ్సను మంజూరు చేసింది. విద్యనభ్యసిస్తూ తల్లిదండ్రులు వలసలు వెళ్ళిన పిల్లలకు మూడుపూటలా భోజనాలు ఏర్పాటుచేసి, వారికి చదువులు చెప్పాలని ప్రభుత్వం ఎన్‌జిఓలకు ఆదేశాలు జారీచేసింది. అయితే మండలంలో సీజనల్ హాస్టల్ ్స మంజూరైన మూడు గ్రామాల్లో కూడా సక్రమంగా నిర్వహించడం లేదు. ఈ సీజనల్ హాస్టల్ ్సపై అధికారుల పర్యవేక్షణ కరువయ్యింది. ఈ సీజనల్ హాస్టల్ ్స నిర్వహణలో లోపాలు ఉండడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు సమాచారం తెలుసుకున్న త్రిసభ్య కమిటీ సభ్యులైన ఎంఈఓ రాఘన్న, ఉప్పరహాల్ హెచ్‌ఎం లక్ష్మినారాయణ, సిఆర్‌పి బంగారప్ప, నరసన్నగౌడ్‌లు సీజనల్ హాస్టల్ ్సను తనిఖీ చేశారు. సీజనల్ హాస్టల్ ్సలో విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని రుచిచూశారు. మాధవరంలో 56మంది విద్యార్థులకు గాను 30మంది హాజరయ్యారు. అదేవిధంగా బూదూరులో కేవలం 15మంది హాజరైనట్లు అధికారులు గుర్తించారు. రచ్చుమర్రిలో 41మందికిగాను 30మంది హాజరయ్యారు. ఇదికూడా అధికారులు ఎన్‌జిఓకు, సీజనల్ హాస్టల్ ్స నిరా ్వహకులకు ముందస్తు సమాచారం అందించి పిల్లలను తీసుకువచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. విద్యాధికారులు, ఎన్‌జిఓలు లోపాయికారీ ఒప్పందంతో సీజనల్ హాస్టల్ ్స నిర్వాహణలో తప్పుడు లెక్కలు రాసి ప్రభుత్వం తరుపున బిల్లులు అక్రమంగా చేసుకుంటున్నట్లు అధికారులు గుర్తించారు. సమగ్ర నివేదిక తయారుచేసి జిల్లా కలెక్టర్‌కు అందిస్తామని అధికారులు తెలియజేశారు.



## ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలి...

- వాహనదారుడు సక్రమంగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే ప్రమాదాలను అరికట్టవచ్చు
- ప్రజలకు అవగాహన కల్పించిన ట్రాఫిక్ సీఐ గంటా సుబ్బారావు



**ఆదోనిటౌన్, మార్చి02, ప్రభాతవార్త;** ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, ట్రాఫిక్స్ రూల్స్ సక్రమంగా పాటిస్తే ప్రమాదాలను అరికట్టవచ్చని ఆదోని ట్రాఫిక్ సీఐ గంటా సుబ్బారావు అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆదోని పట్టణంలోని పోలీసు కంట్రోల్ రూమ్ వద్ద ప్రజలకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించారు. మోటార్ వాహన చట్టం 1988 మరియు అమెండ్‌మెంట్ 2019 ప్రకారం ట్రాఫిక్ రూల్స్ పాటించని వారికి పెంచిన జరిమానాలను వాహనదారులకు తెలియజేశారు. వాహనదారులందరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నియమ, నిబంధనలు పాటించాలన్నారు. ట్రాఫిక్స్ రూల్స్ పాటించని వారిపై జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ట్రాఫిక్ రూల్స్ పాటించడం వల్ల అమూల్యమైన ప్రాణాలను కాపాడుకోవడంతో పాటు ప్రమాదాలను నివారించవచ్చన్నారు. ప్రతిఒక్క వ్యక్తి తన బాధ్యతగా భావించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

## నూతన గ్రోమోర్ కేంద్రం ప్రారంభం



రుద్రవరం, మార్చి 2, ప్రభాతవార్త

మండలకేంద్రమైన రుద్రవరంలోని అమ్మవారిశాలవీధిలో నూతన గ్రోమోర్ కేంద్రాన్ని ఆదివారం వ్యవసాయశాఖ ఎడి రాంమోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుద్రవరంలో రైతులకు అందుబాటులో మనగ్రోమోర్ కేంద్రం ఉంటుందన్నారు. రైతులు తప్పనిసరిగా మన గ్రోమోర్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అలాగే రైతులకు నాణ్యమైన ధరలతో ఎరువులు గ్రోమోర్ కేంద్రంలో అందుబాటులో ఉంటాయన్నారు. శాస్త్రవేత్తలు అందజేసే సాంకేతిక సూచనలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ దామోదర్ నాయుడు, ఆళ్లగడ్డ అగ్రిల్యాబ్ టెకి ్నకల్ ఇంచార్జి నాగేంద్రప్రసాద్, జిల్లా ఏరియా మేనేజర్ మహమ్మద్‌రఫీ, ఆళ్లగడ్డ మేనేజర్ మల్లికార్జు న, రుద్రవరం మేనేజర్ రవికుమార్, విశ్రాంత ఏరియా కంట్రోలర్ షబ్బీర్, ఫీల్డ్ ఆఫీసర్లు లింగారెడ్డి, కేదార్, శ్రీనివాసులు, ప్రవీణ్, రైతులు బొమ్మల పాటిరాజారావు, శింగతలమధుసూదన్‌రెడ్డి, బండారుబాలరాజుయాదవ్, బండారునాగేశ్వరరావు, అల్లాడిశేఖర్‌యాదవ్, నూకల క్రిష్ణమూర్తి, రజాక్‌బై, ఆయా గ్రామాలరైతులు, పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ విద్యార్థిని మృతి

- విద్యార్థిని కుటుంబాన్ని ఆదుకోవాలి - పీఎస్‌యు జిల్లా కార్యదర్శి సురేష్



**సిబెళగల్, మార్చి2, ప్రభాతవార్త:** చెట్టు కొమ్మ పడి గాయపడిన విదా ్యర్థిని చికిత్స పొందుతూ కోలుకోలేక ఆదివారం మృతి చెందిన ఘటన సిబెళగల్ మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని పోలకల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో రెండు రోజుల క్రితం సైన్స్ డే ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసిన సందర్భంలో పై నుండి చెట్టు కొమ్మ విరిగి పడి ఏడు మంది విదా ్యర్థులు గాయపడ్డారు. ఇందులో 8వ తరగతి విద్యార్థిని శ్రీలేఖ కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందింది. విదా ్యర్థిని శ్రీలేఖ మృతి బాధాకరమని పీఎస్‌యు జిల్లా కార్యదర్శి సురేష్ అన్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ విద్యాశాఖ అధికారుల నిర్లక్ష ్యం వల్లే ఈ ఘటన చోటు చేసుకుందని ఆయన ఆరోపించారు. ఈ విషయమై విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించి చనిపోయిన విదా ్యర్థిని కుటుంబానికి వెంటనే రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే గాయపడిన విదా ్యర్థులకు మెరుగైన వైద ్యం అందించి రూ.5లక్షలు ఇవ్వాలని ఆయన కోరారు. ఇక నుంచి జిల్లాలో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లా విదా ్యశాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కాగా విద్యార్థిని శ్రీలేఖ మృతితో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించడంతోపాటు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఇన్సూరెన్స్ చట్టానికి సవరణలు వ్యతిరేకిస్తూ సంతకాల సేకరణ

- దివాలా తీసిన విదేశీ బీమా కంపెనీలు దేశంలోకి అవసరం లేదు
- బీమా రంగంలోకి వంద శాతం ఎఫ్‌డీఐ జాతీయకరణ లక్ష్యాలకు వ్యతిరేకం
- ఎల్ఐసీ సంఘాల నాయకులు

ఆదోనిలీగల్, మార్చి02, ప్రభాతవార్త;

భారతీయ బీమా మార్కెట్‌లోకి పూర్తిస్థా ్థయి విదేశీ బీమా కంపెనీలను అనుమతించాలన్న కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రతిపాదనలని నిరసిస్తూ ఆదివారం ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆదోని డివిజన్ ఆధ్వర్యంలో ఆదోని ఆర్ట్స్ అండ్ కాలేజీ గ్రౌండ్ ప్రాంగణంలో ఎల్ఐసీ సిబ్బంది సంతకాల సేకరణ చేపట్టారు. సంఘం జోనల్ వర్కింగ్ కమిటీ సభ్యులు కె.ధర్మరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని తొలి సంతకం చేసి లియాఫీ జోనల్ లీడర్ కె.బడేసాబ్ ఈ కార్యక్రమాన్ని ్రఆరంభించారు. కార్యక్రమానికి మద్దతుగా సంతకాలు చేసి ప్రభుత్వ పూజి ఉన్న దశాబ్దాల విశ్వసనీయత ఉన్న సామాజిక బాధ్యత ప్రదర్శిస్తున్న ఎల్ఐసీకి పోటీగా అమెరికాలో దివాలా తీసిన ఏఐజీ, గోల్డ్‌మెన్ సాక్స్ లాంటి విదేశీ కంపెనీలను మన గడ్డపైకి అనుమతించాల్సిన అవసరం లేదన్నారు. ఎల్ఐసీ సంఘాల నేతలు రవిబాబు, నంజుండేశ్వర మాట్లాడుతూ ఇన్సూరెన్స్ చట్ట సవరణ బిల్లును హడావుడిగా ఆమోదింపజేసుకుని బీమా రంగంలోకి వంద శాతం ఎఫ్‌డీఐ అనుమతించాలన్న కేంద్ర ప్రభుత్వం ఆలోచన అప్రజాస్వామికమని అన్నారు. ఇందులో కొన్ని అంశలు జాతీయకరణ లక్ష్యాలను దెబ్బతీసేలా, పాలసీదారులకు నష్టం చేసేలా ఉన్నాయన్నారు. బలమైన ఎల్ఐసీనే శక్తివంతమైన భారతదేశానికి కీలకమని చెప్పారు.

# తెలుగు భాషను రక్షించుకుందాం - మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

- హిందీ ఆంగ్లం రాకతో ప్రమాదంలో పడుతున్న తెలుగు భాష
- తెలుగు భాషను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరి పై ఉంది
- పదవ తరగతి వరకు తెలుగు భాషను తప్పనిసరిగా చేయాలి
- తెలుగు భాష పరిరక్షణ కోసం కమిటీ ఏర్పాటుకు బీసీ రాజారెడ్డి నిర్ణయం



**బనగానపల్లెరూరల్, మార్చి2, ప్రభాతవార్త:** హిందీ, ఆంగ్ల భాషల రాకతో ప్రస్తుతం తెలుగు భాష ప్రమాదంలో పడిందని బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే తెలుగు భాషను రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరి పై ఉందన్నారు. ఈ మేరకు శుక్రవారం మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి విలేకరులతో మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో నేటికి చాలా మంది నిరక్ష్యరాసులు ఉన్నారని వారికి తెలుగులో రాయడం, చదవడం కాని రాకపోవడం ఆందోళన కలిగిస్తుందన్నారు. ఒకప్పుడు దేశ భాషలందు తెలుగు లెస్స అని ఎంతో గొప్పగా చెప్పుకునేవారమని నేటి పరిస్థిలను చూస్తే తెలుగు భాష కనుమరుగవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తల్లి భాష లాంటి తెలుగు ప్రశ్నించుకోవడానికి అందరు ఐకమత్యంగా పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అదే విధంగా పట్టణ ప్రాంతాల్లో ప్రస్తుతం చాలా మంది హిందీ, ఇంగ్లీష్‌లోనే మాట్లాడుకుంటూ తెలుగు మాట్లాడడం మరచిపోతున్నరన్నారు. మన పక్క రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటకలో భాషకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నరన్నారు. స్థానిక భాష పై వారికున్న మమకారం మన తెలుగు రాష్ట్రాల్లో కొంతమేరకైనా కనిపించకపోవడం చాలా బాధాకరమన్నారు. కర్ణాటకకు దగ్గరగా ఉన్నా మంత్రాలయంలో 30శాతం మందికి పైగా కన్నడం మాట్లాడుతారని, అలాగే తమిళనాడుకు దగ్గరగా ఉన్న మన చిత్తూరులో 30శాతానికి పైగా తమిళం మాట్లాడేవారు ఉన్నారని, కాని ఆయా రాష్ట్రాల్లో తెలుగు మాట్లాడేవారు లేకపోవడం విచారకరమన్నారు. ముఖ్యంగా పదవ తరగతి వరకు తెలుగు తప్పనిసరిగా చేయాలని కూటమి ప్రభుత్వానికి బీసీ రాజారెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి తెలుగు భాష పరిరక్షణకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని బీసీ రాజారెడ్డి కోరారు. అలాగే అన్ని వ్యాపార సముదాయాలు, ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ కార్యాలయాల పేర్లు తప్పనిసరిగా 55శాతం తెలుగులోనే రాయించేలా చర్యలు తీసుకోవాలని అందుకు తగ్గట్లుగా బడ్జెట్ సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలుగు రాజకీయాలకు అతీతంగా తెలుగు ప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చి తెలుగు భాషను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే తెలుగుభాష మాట్లాడని దుకాణాల్లో ప్రజలు కొనుగోలు చేయడం కూడా మానుకోవాలని బీసీ రాజారెడ్డి సూచించారు. తెలుగుభాషను రక్షించుకోవాలనే సంకల్పంతో తెలుగుభాష పరిరక్షణ పేరిట త్వరలోనే ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తెలుగు భాష పరిరక్షణ కమిటీ పేరుతో తెలుగుభాషను రక్షించుకునేందుకు ఉద్యమిస్తామని బీసీ రాజారెడ్డి పేర్కొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ మీడియా కన్వీనర్‌గా మాళిగి భానుప్రకాష్

**కర్నూలు విద్య, మార్చి 2, ప్రభాతవార్తః**



విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర రాష్ట్ర సమావేశాలు ఈనెల 1, 2 తేదిల్లో నంద్యాల జిల్లా కేంద్రంలో జరుగుతున్న సందర్భంగా విశ్వహిందూ పరిషత్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల్లోని రాష్ట్ర, జిల్లా కార్యకర్తల మార్పులు, చేర్పులు నూతన బాధ్యతలు ఇవ్వడం సర్వసాధారణం, ఈసందర్భంగా కర్నూలు జిల్లాలో జిల్లా కార్యదర్శిగా ఉన్న మాళిగి భానుప్రకాష్ ఇక పై విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర మీడియా కన్వీనర్‌గా నూతన బాధ్యతలు స్వీకరించారు. అలాగే ఈపూరి లక్ష్మీ రాష్ట్ర దుర్గా వాహిని కన్వీనర్‌గా, రాష్ట్ర మాతృశక్తి కో-కన్వీనర్‌గా నీలి నరసింహా, జిల్లా కార్యదర్శిగా ఈపూరి నాగరాజు, జిల్లా బజరంగ్ దళ్ గోరక్షా ప్రముఖ్‌గా పరశురామ్‌లు నూతన బాధ్యతలు స్వీకరించారని రాష్ట్ర కార్యదర్శి పర్రె కోటేశ్వరరావు తెలియజేశారు.

## నంద్యాలలో అన్ని రకాల ఆధునిక వైద్య సేవలు అందుబాటులో



**నంద్యాల టౌన్, 02 మార్చి, ప్రభాతవార్త:** నంద్యాలలో అన్ని రకాల ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఐఎం రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ తెలిపారు. నంద్యాల పట్టణం శ్రీనివాససెంటర్‌లోని ఇండస్ ఆస్పత్రిలో డాక్టర్ రమేష్, డాక్టర్ రజనిలు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మూత్రపిండ శస్త్ర చికిత్సల విభాగాన్ని డాక్టర్ రవికృష్ణ ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాలలో స్పెషాలిటి, సూపర్ స్పెషాలిటీ వైద్య నిపుణుల ఆధ్వర్యంలో అన్ని రకాల ఆధునిక వైద్యసేవలు వివిధ ఆస్పత్రులలో అందుబాటులోకి వచ్చాయని గతంలో లాగా నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా నంద్యాలలోనే చికిత్సలు పొందవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో వైద్యులు సహదేవుడు, విజయభాస్కర్‌రెడ్డి, అనిల్‌కుమార్, హరినాథ్‌రెడ్డి, లక్ష్మీసౌజన్య, పనిల్‌కుమార్, జహంగీర్, కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంసిపిఐ డివిజన్ అవిర్భావ మహాసభలు



**కొత్తపల్లె, మార్చి 2, ప్రభాతవార్తః**
మండలంలోని సంగమేశ్వరంలో ఆదివారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్ట్ పార్టీ డివిజన్ వ్యవస్థాపక మహాసబలు ఎంసిపిఐ జిల్లా కన్వీనర్ పాతకోట లాజరేస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపోరాటాలపై దృష్టికేంద్రికరించి ఉద్యమించాలన్నారు. మండలంలోని గిరిజనుల సమస్యలపై భూమి కొరకు భుక్తి కొరకు ప్రభుత్వ సంక్షేమ పథకాల కొరకు పోరాటాలు ఉధృతం చేయాలన్నారు. అనంతరం డివిజన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎంసిపిఐ నందికోట్కూరు డివిజన్ కార్యదర్శి పాతకోట మర్రిస్వామి సహాయ కార్యదర్శి లింగాల శ్రీనివాసులను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంసిపిఐ ప్రధాన కార్యదర్శి లింగాల శ్రీనివాసులు, ట్రెజరీ ఆవుల సౌమ్య, డివిజన్ కమిటి సభ్యులుగా బొల్లవరం వీరమ్మ ఆవుల కృష్ణ, పెరమాల స్వామిదాసు, గిరిజన సంఘం నాయకుడు లచ్చమ్మ రాముడు తిక్కస్వామి, డివిజన్ స్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాపురంలో జిల్లా స్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలు

**పెద్దకడుబూరు, మార్చి 2, ప్రభాతవార్త**
మండల పరిధిలోని చిన్నతుంబళం పంచాయతీ మజార గ్రామమైన బాపురంలో శ్రీ గంగాభవాణి దేవి రథోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సిపిఎం హనుమంతు, కడుబూరి, నరసప్పలు ఆదివారం విలేకర్లకు తెలిపారు. పోటీల్లో పాల్గొనే ఎద్దుల యజమానులు ఈ నెల 4వ తేదీలోపు రూ.1000లు ఎంట్రీ ఫీజు చెల్లించి తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి, రెండు, మూడవ బహుమతులుగా రూ.27వేలు, రూ.21వేలు, రూ.16వేలు చొప్పున బహుమతులు అందచేయడం జరుగుతుందన్నారు. పోటీలు 5వ తేదీ ప్రారంభిస్తున్నట్లు వారు తెలిపారు. ఆసక్తి గల 9989790457, 9966025108ను సంప్రదించాలన్నారు.

## చిన్నకంబలూరులో కార్డెన్ సెర్చ్

- గ్రామాల్లో ప్రజలు కలిసిమెలసి జీవించాలని సూచించిన పోలీసుఅధికారులు



**రుద్రవరం, మార్చి 2, ప్రభాతవార్త**
మండలంలోని చిన్నకంబలూరు గ్రామంలో ఆదివారం తెల్లవారుఝామున శిరువెళ్ల సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ వంశీధర్, శిరువెళ్ల ఎస్ఐ చిన్నపీరయ్య పోలీసు సిబ్బందితో కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరైన ధృవపత్రాలు, నెంబరుప్లేట్లులేని 20 మోటారుసైకిళ్లను సీజ్ చేశామన్నారు. నేరచరిత్ర కలిగిన అనుమానితుల ఇళ్లలో, గడ్డివాములలో తనిఖీలు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలతో సిఐ, ఎస్ఐలు మాట్లాడుతూ గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండ ప్రశాంతవాతావరణంలో జీవనం సాగించాలని సూచించారు. గ్రామస్తులంతా ఐక్యతతో ఏకాభిప్రాయంతో గ్రామాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలని, తర్వాత పార్టీలకు అతీతంగా కలిసిమెలసి ఉండాలని సూచించారు. పోలీసు వారికి సహకరించి పోలీసుల నుంచి అదే సహకారాన్ని పొందాలని సూచించారు. పోలీసుశాఖకు సంబంధించిన ఏ సమస్య అయినా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండ తమను సంప్రదించి పరిష్కరించుకోవాలని వారు సూచించారు.

## పేదలకు రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలి

- బసలదొడ్డిలో నూతన రేషన్ షాపు ప్రారంభం

**పెద్దకడుబూరు, మార్చి 2, ప్రభాతవార్త :**



ప్రతి నెల రేషన్ షాపుల ద్వారా పేదప్రజల కోసం ప్రభుత్వం అందించే నిత్యావసర సరుకులను రేషన్ డీలర్లు సక్రమంగా పంపిణీ చేయాలని టిడిపి మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న కోరారు. ఆదివారం కొత్త రేషన్ షాపును ప్రారంభించి ప్రజలకు బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు ఉన్న ప్రతిఒక్కరు క్రమం తప్పకుండ రేషన్ షాపులో సరుకులు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే ప్రతి వస్తువును ప్రజలకు అందించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. గతంలో రేషన్ డీలర్ క్రిష్ణారెడ్డిని సస్పెండ్ చేయడం వల్ల ఆ షాపును రెవెన్యూ అధికారులు మరొకరికి అప్పజెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సత్య, హనుమయ్య, అంజినయ్య, రేషన్ డీలర్లు పాడేగల్ అయ్యప్ప, యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

## జె.హొసళ్లిలో కళ్యాణ వైభోగమే..

- ఘనంగా సామూహిక వివాహాలు - ఒక్కటైన ఐదు జంటలు



**హాలహర్వి, మార్చి02, ప్రభాతవార్త;** మండలంలోని జె.హొసళ్లి గ్రామంలో ఆదివారం శ్రీ పట్టదస్వామి పీఠాధిపతి శ్రీ శంభులింగస్వామి ఆధ్వర్యంలో సామూహిక వివాహాలు ఘనంగా జరిగాయి. వివాహానికి ముందు పండితులు పట్టదస్వామి వారికి పూజలు చేపట్టారు. హోమం కార్యక్రమం నిర్వహించారు. పండితుల వేద మంత్రోచ్చరణల నడుమ ఐదు జంటలు ఒక్కటయ్యాయి. ఈ సందర్భంగా పీఠాధిపతి శ్రీ శంభులింగస్వామి మాట్లాడుతూ ప్రతియేటా శివరాత్రి ఉత్సవాలు సందర్భంగా స్వామివారి ఆశీస్సులతో నిరుపేదలకు సామూహిక వివాహాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వీరేష్, సోమన్న, సిద్ధుస్వామి, పడదయ్యస్వామి పాల్గొన్నారు.

## గ్రామాల్లో అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు



**పాములపాడు (రూరల్) మార్చి 2, ప్రభాతవార్తః**
మండలంలోని వివిధ గ్రామాల్లో రౌడీషీటర్లకు ఆదివారం పాములపాడు ఎస్ఐ సురేష్‌బాబు స్టేషన్లో కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈసందరర్భంగా వారికి పలు హెచ్చరికలు జారీచేశారు. గ్రామాల్లో ప్రశాతంగా ఉండాలని ఎలాంటి అల్లర్ల సృష్టించినా అల్లర్లుకు పాల్పడినా కఠిన చర్యలుంటాయన్నారు. సత్ప్రవర్తన కలిగి జీవించాలని సూచించారు.

## మాదిగ అమరవీరుల త్యాగాల ఫలితమే ఎస్సీ వర్గీకరణ ఉద్యమం విజయం



**బనగానపల్లె, మార్చి2, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక ఎస్సీ హాస్టల్‌లో ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ మండల కమిటీల ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల సంస్మరణ దినాన్ని పురస్కరించుకుని సంస్మరణ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలువేసి కొవ్వొత్తులు వెలిగించి మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు శివనారాయణ మాదిగ మాట్లాడుతూ ఆధునిక భారతదేశ చరిత్రలో స్వాతంత్ర్యోద్యమం తరువాత 30 సంవత్సరాల సుదీర్ఘమైన శాంతియుత ఉద్యమాన్ని నడిపి విజయం సాధించిన చరిత్ర మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఒక్క ఎమ్మార్పీఎస్‌కే సాధ్యమైందన్నారు. మాదిగ అమరవీరుల ప్రాణత్యాగాల పునాదుల మీదనే ఎస్సీ వర్గీకరణ ఉద్యమం విజయం సాధించిందని కొనియాడారు. అమరుల త్యాగాల వల్లనే భవిష్యత్తులో మాదిగ బిడ్డలు సాధించే ఉన్నత విద్య, ఉద్యోగావకాశాలు, ఆర్థిక, ఉపాధి, రాజకీయ అవకాశాలు పొందబోతారని గుర్తు చేశారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం అనేక పేద కులాల వర్గాల అస్తిత్వ ఆత్మగౌరవ హక్కుల ఉద్యమాలకు నేడు స్ఫూర్తి నిలబడడంలో అమరుల పాత్ర వెలగట్టలేనిదని తెలిపారు. అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో అన్ని కులాల్లోని పేదరికాన్ని తొలగించే పూలే, అంబేద్కర్, జగజ్జీవన్ రామ్‌లు ఆశించిన సమత సమాజం నిర్మాణం కోసం పోరాడుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ మండల అధ్యక్షులు శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మహేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ హరి రామకృష్ణ, హరిచంద్ర మాదిగ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## వలస విద్యార్థుల ఆశ కిరణం సీజనల్ హాస్టల్స్



**హోళగుంద మార్చి2, ప్రభాతవార్త:**
వలస విద్యార్థులకు సీజనల్ హాస్టల్స్ ఆశకిరణాలుగా నిలుస్తాయని మండల విద్యాధికారి జగన్నాథం అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన హోళగుందలో ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష సౌజన్యంతో అంబేద్కర్ ఎస్, హెచ్ జి , వరలక్ష్మి ఎస్ హెచ్ జి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీజనల్ హాస్టల్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్య అధికారి మాట్లాడుతూ మారుమూల మండలంలో సీజనల్ హాస్టల్స్ వలస విద్యార్థులకు ఆశ కిరణాలుగా నిలుస్తున్నాయన్నారు ఇక్కడ 100 మంది విద్యార్థులకు వసతితో పాటు భోజన సౌకర్యం సమృద్ధిగా ఉన్నాయని ఆనందం వ్యక్తం చేశారు. హాజరు పట్టికలో ఉన్న విద్యార్థుల పేర్లను చదివి వలస విద్యార్థులు వీరే అని నిర్ధారించుకున్నారు. విద్యార్థులను ఒక్కొక్కరిని స్వయంగా పిలుచుకొని అల్పాహారంతో పాటు భోజన సౌకర్యాలు ఎలా ఉన్నాయని అడగగా విద్యార్థులు రుచికరమైన, నాణ్యమైన భోజనం అందిస్తున్నారని తెలిపారు మీ యొక్క తల్లిదండ్రులు ఏ ఏ ప్రాంతాలకు వలసలు వెళ్లారని అడగగా గుంటూరు, బెంగళూరు హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వలస వెళ్లినట్లు విద్యార్థులు తెలిపారు ఇక్కడ అన్ని సౌకర్యాలు చక్కగా ఉన్నాయి మీరు బాగా చదివి మీ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఆఫీస్ కంప్యూటర్ ఆపరేటర్ సాయి బేస్, సీజనల్ హాస్టల్ ఉపాధ్యాయులు సోహెబ్, దుర్గయ్య, కేర్ టేకర్లు జమదగ్ని, లాల్ సాబ్ ,వీరప్ప, వంట మనుషులు లలిత ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దేవరగట్టులో ప్రత్యేక పూజలు



**హోళగుంద మార్చి2, ప్రభాతవార్త:**
రాష్ట్రంలోని ఎంత ప్రసిద్ధిగాంచిన శ్రీ మాల మల్లేశ్వర స్వామి దేవరగట్టు ఆలయంలో ఆదివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు శ్రీ మళమాల్లేశ్వర స్వామి వారికి అభిషేకం బిల్వ అర్చన బండారు అర్చన అమ్మా వారికి కుంకుమ అర్చన ఆకు పూజ అర్చకులు జయ మల్లప్ప స్వామి మల్లికార్జున స్వామి పూజలు చేశారు ఆంధ్ర కర్ణాటక తెలంగాణ తదితర రాష్ట్రాల నుంచి ఆదివారం సందర్భంగా భారీ ఎత్తున భక్తులు రావడంతో దేవరగట్టు ఆలయ ప్రాంగంం భక్తులతో కిటకిటలాడింది చిన్నరాలు కుంకుమ బండారు అట్టిస్తూ పైకి ఎక్కారు వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ తరఫున అన్నదాన్నం ఏర్పాటు చేశారు

## ప్రజలకు అందుబాటులో ఉంటాం



**ఆదోని మార్చ్ 2 ప్రభాతవార్త :** ప్రతి బిజెపి కార్యకర్త ప్రజా సమస్యల పరిష్కారంలో మమేకమవుదాం అని బిజెపి సీనియర్ నాయకులు, బిజెపి జిల్లా ఎన్నికల సహాధికారి దేశాయి చంద్రన్న పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక అసెంబ్లీ కార్యాలయంలో ఆదోని పట్టణ సెంట్రల్ అధ్యక్షుడు తోవి నాగార్జున అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీరాములు, కో కన్వీనర్ నాగరాజు గౌడ్ లు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొనే సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటిని పరిష్కరించడంలో ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రజలకు అందేవిధంగా కృషి చేయాలన్నారు. పార్టీని బూత్ స్థాయిలో బలోపేతం చేసేందుకు నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులంతా కూడా కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం కొత్తగా నియమితులైన కమిటీ సభ్యులందరికీ నియామక పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు న్యాయవాది లోకేష్ కుమార్, మాజీ కౌన్సిలర్ సింహం నాగేంద్ర, కౌన్సిలర్ వాషిమ్, ప్రధాన కార్యదర్శులు రమేష్ ఆచారి, వినోద్ కుమార్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెగా అభిమానుల ఆత్మీయ సమావేశం

**కర్నూలు విద్య, మార్చి 2, ప్రభాతవార్తః**



ఉమ్మడి కర్నూలు జిల్లా మెగా అభిమానుల ఆత్మీయ సమావేశం ఆదివారం స్థానిక చిన్నమ్మ సర్కిల్ ఆర్ఆర్ రెసిడెన్సిలో నిర్వహించారు. కార్యక్రమానికి అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షులు రావణస్వామి నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు భవాని రవికుమార్, ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షుల చింతా సురేష్‌బాబులు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మెగా పవర్ రాంచరణ్ పుట్టిన రోజు ఈనెల 27న ఘనంగా నిర్వహించాలని వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టాలని దిశా నిర్దేశం చేశారు. అనంతరం డా.కెజి గోవిందరెడ్డి మరియు సీనియర్ మెగా అభిమానులకు ఘనంగతా సత్కరించారు. ఈకార్యక్రమంలో వాల్మీకి బోయ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ తోళ్ళ మంజునాథ్, మెగా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భగత్‌సింగ్ చిత్రపటాలను తొలగించడం దారుణం




**బనగానపల్లె, మార్చి2, ప్రభాతవార్త:** ఢిల్లీ ముఖ్యమంత్రి కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత, దళిత బాంధవుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్, ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు భగత్‌సింగ్ చిత్రపటాలను తొలగించడం దారుణమని మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు దస్తగిరి తీవ్రంగా ఖండించారు. బనగానపల్లె పట్టణంలోని మాలమహానాడు కార్యాలయంలో ఆదివారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దస్తగిరి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని భూస్థాపితం చేయాలని దుర్మార్గమైన ఆలోచన చేస్తుందన్నారు. చర్చిల పై, మసీదుల పై దాడులు చేయడం కులాల మధ్య చిచ్చుపెట్టి, అన్నదమ్ముల వలే ఉన్న దళితులను విడదీయాలని చూస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాయలసీమ అధ్యక్షులు బొల్లి మద్దిలేటి, రాష్ట్ర కార్యదర్శి మారం నాగరాజు, మండల నాయకులు శివుడు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల మున్సిపాలిటీ వాటర్ వర్క్స్ లో అంతా.. లాస్..!

**: ప్రముఖులకు డొమెస్టిక్ కనెక్షన్ సామాన్యులకు కమర్షియల్ కనెక్షన్**
**: డిపాజిట్ లాస్ నీటి పన్ను లాస్**
**: కోట్ల రూపాయలు ప్రభుత్వ ఆదాయానికి గండి**



**నంద్యాల, మార్చి 2,ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల మున్సిపాలిటీ అంటే సొంతానికి ఎలాంటి నష్టం ఉండదు. ప్రభుత్వానికైతే అంతా లాస్ అంటూ చూపిస్తారు. మున్సిపాలిటీ అంటే కుళాయి పన్ను ఇంటి పన్ను భవన నిర్మాణ ల ద్వారా మున్సిపాలిటీ రాబడి వస్తుంది కానీ ఇక్కడ పని చేస్తున్న ఆయా శాఖలలో సిబ్బంది స్వలాభం నిత్యం ప్రయత్నిస్తూ ప్రభుత్వ ఆదాయానికి కోట్ల రూపాయల్లో గండి కొడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి..

వివరాలోకి వెల్లితే నంద్యాల మున్సు పాల్టిలో ఏ శాఖ చూసిన ఏముంది అనే రీతిలో ఎవరికి తోచిన విదముగా వారు తమ స్వలాబాపేక్ష కోసం ప్రయత్నిస్తున్నారే విమర్శలున్నాయి. శానిటేసన్, పిట్టర్, వాటర్ వర్క్స్ తదితర అన్ని విబాగాలో అంతా గోల్‌మాల్ గోవిందము అనే రీతిలోశాఖకు తోచిన రీతిలో వారు దోపిడి చేస్తున్నారనే అరోపనలు వినిపిస్తున్నాయి ఈవిషయాలన్నింటిని మార్కెఫెడ్ డైరెక్టరు తులవిరెడ్డి మంత్రిలోకేష్‌కరు వివరించారు. వాటర్‌వర్క్స్ విబాగాల్లో కోట్ల రూపాయలు ప్రభుత్వంనకు గండి పడుతున్నా విషయాన్ని అయన మంత్రి దృష్టికి తీసుకుని వచ్చారు. ఇక్కడ పేద మద్య తరగతి ప్రభుత్వం అదాయానికి గండి పడకుండా ప్రతి ఏటా పన్నులు చెల్లిస్తున్నారు. కాని అ శాఖలో పని చేస్తున్న సిబ్బంది పుణ్యమాఅంటు కోట్లు ప్రముఖుల ద్వారా గండి పడుతుంది. ఎందు కంటారా కుళాయి కనెక్షన్ ప్రముఖులుకు డెమెస్టిక్ కనెక్షన్ అమర్చముడా ద్వారా పన్ను, డిపాజిట్ లేకుండా పోవడముతో కోట్లు గండి పడుతుంది. అదే మద్యతరగతి పేదవాడికి ముక్క పండి కమర్శల్ కనెక్షన్ అమర్చి వారితో డిపాజిట్‌తో పాటు నీటి పన్ను కూడా వసూలు చేస్తున్నారనే అరోపనలు ఉన్నాయి. ఇదేమంటేప్రముఖు లకు కమర్శల్ కనెక్షన్ లేకుండి డెమెస్టిక్ అమర్చుతే వారికి ముట్ట జెప్పే సొమ్ము లక్షల్లో ఉంటుందని విమర్శిస్తున్నారు. ముఖ్యంగా చీకటి ఒప్పందాలతో డిపాజట్‌కట్టించుకుని చీకటి కనెక్షన్ ఇస్తున్నారనే అరోపనలు ఉన్నాయి.నెల నెలా చెల్లించే పన్నా వసూలుకూడా చీకటి ఒప్పందముతో చెల్లు అవుతోంది. జిల్లా కేంద్రము కావడముతో హోటల స్, అసుపత్రులు, విద్యారంగ సంస్థలు కొత్తగా వెలస్తున్నాయి దీనితో వారికికుళాయి కనెక్షన్ చాలా అవరము కాని వారికి కమర్శల్ కాకుండా డెమెస్టిక్ కనెక్షన్ ఇస్తున్నారనే అరోపనలు విపిస్తున్నాయి.దీనికి మున్సుపల్ శాఖ ఉన్నతాదికారులు కాస్త దృష్టిపెట్టితే మొత్తం వ్యవహారము బయట పడుతుందని ప్రట ణ ప్రజలు కోరుతున్నారు.

# రాయల్ చెరువులో జంతువుల కలేబారాలు

**- ఆందోళనలో ప్రజలు - చేపల కోసమే వేస్తున్నారని గ్రామస్తులు విమర్శలు**



**పెద్దకడుబూరు, మార్చి 2,ప్రభాతవార్త** మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామంలో ఉన్న రాయల్ చెరువు 9గ్రామాలకు నీటిని అందిస్తుంది. ప్రస్తుతం రాయల్ చెరువులో నీరు పుష్కలంగా ఉంది. ఈ చెరువు నీటినే గ్రామస్తులు రోజులు వారి పనుల కోసం వినియోగిస్తారు. అలాగే చెరువు చుట్టుపక్కల ఉన్న రైతులు కూడా చెరువు నీటిని తాగడానికి కూడా తీసుకెళ్తున్నారని ఇలాంటి చెరువులో చేపలు తొందరగా పెరగాలని, చెరువుపై గస్తీ ఉండే గ్రామానికి చెందిన తెలుగు చిన్న వీరేష్ అనే వ్యక్తి స్వార్థంతో చెరువులోకి జంతు కలేబారాలు వేయిస్తున్నాడని గ్రామానికి చెందిన బోయ కడుబూరి,కందనాతి మహదేవ్‌లు ఆదివారం విలేకర్లకు తెలిపారు. చెరువు నీటిని కాపాడాల్సిన వ్యక్తే ఇలాంటి దారుణాలకు పాల్పడడం సిగ్గుచేటని విమర్శించారు. చేపల కాంట్రాక్టర్ నుండి పెద్దఎత్తున డబ్బులు తీసుకుని చెరువు నీటిని కలుషితం చేస్తున్న తెలుగు చిన్న వీరేష్‌పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఒకప్పుడు రాయల చెరువుకు మంచి పేరు ఉండేదని క్రమక్రమంగా రాయల్ చెరువును పట్టించుకునేనాథుడే కరువయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరువును రక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను వారు కోరారు. రాయల్ చెరువులో జంతు కలేబారాలు వేయడంపై త్వరలోనే మండల,జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

# విద్యార్థిని శ్రీలేఖ కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా.. ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం

**కర్నూలు హాస్పిటల్, మార్చి 2, ప్రభాతవార్త:** ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన జి శ్రీలేఖ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిందని జిల్లా కలెక్టర పి రంజిత్ బాషా తెలిపారు. సి బెళగల్ మండలం పోలకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని శ్రీలేఖపై చెట్టు విరిగిపడడంతో గాయాలపాలు కాగా వెంటనే ప్రభుత్వ జనరల్ అసుపత్రిలో చేర్పించి విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించడం జరిగిందని అయితే దురదృష్టవశాత్తు విద్యార్థిని శ్రీలేఖ ఆదివారం ఉదయం మృతిచెందిందని కలెక్టర్ తెలిపారు. ఈవిషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ప్రభుత్వం మృతిచెందిన విద్యార్థిని శ్రీలేఖ కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించిందని కలెక్టర్ తెలిపారు. శ్రీలేఖ మృతి దుదృష్టకరమని కలెక్టర్ తన విచారాన్ని వ్యక్తం చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ తన ప్రగాఢ సంతాపం తెలిపారు. భవిష్యత్తులో పాఠశాలల్లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా విద్యాశాఖాధికారిని అదేశించారు.

# ఆటో డ్రైవర్ల పై కేసు నమోదు

**బనగానపల్లె, మార్చి2, ప్రభాతవార్త:** పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుని అతివేగంగా, నిర్లక్ష్యంగా ఆటోలను నడుపుతున్న ఇద్దరు ఆటో డ్రైవర్ల పై కేసు నమోదుచేసినట్లు నందివర్గం ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య ఆదివారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు పోలీస్‌స్టేషన్ పరిధిలో నందివర్గం గ్రామంలో బండిఆత్మకూరు మండలం ఈర్నపాడు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ దాయాది మోహన్ మరియు ఓర్వకల్లు మండలం కేతవరం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ చాకలి పరుశురామ్‌లు తమ ఆటోల్లో పరిమితికి మించి అధికంగా ప్రయాణికులను ఎక్కించుకుని అతివేగంగా, నిర్లక్ష్యంగా తమ ఆటోలను నడుపుకుని వస్తుండగా వారి ఆటోలను అదుపులోకి తీసుకుని డ్రైవర్ల పై కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య తెలిపారు.

# అటోవాలా నిజాయితి.. అభినంధించిన సి.ఐ.



**నందికొట్కూరు, మార్చి 2,ప్రభాతవార్త:** ఆయాచితంగా ఒక్క రూపాయి వచ్చిన వదలని ఈ రోజుల్లో ఓ ఆటోవాల తనకు దొరికిన విలువైన బ్యాగును పోలీసులకు అప్పగించి తన నిజాయితీని చాటుకున్నాడు. ఆదివారం మిడుతూరు మండలం వీపనగండ్ల గ్రామానికి చెందిన బాసపోగు బాస్కర్ ఆటోలో నందికొట్కూరు పట్టణంలోని సంఘయ్యపేట నివాసి జి.సరోజమ్మ ప్రయాణించి తన బ్యాగును ఆటోలేనే మరిచిపోయి దిగిపోయింది. తరువాత ఆటో వాల బ్యాగ్‌ను గమనించి అందులో కొంత విలువైన వస్తువులు ఉండడంతో నేరుగా పోలీసు స్టేషన్‌కు వెళ్ళి పట్టణ సి.ఐ.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అప్పగించారు. పోలీసులు విచారణ చేసి బ్యాగుకు సంభంధించిన జి.సరోజమ్మను గుర్తించి ఆమె స్టేషన్‌కు పిలిపించి నిజాయితీ చాటుకున్న ఆటోవాల చేతుల మీదుగా సి.ఐ.ఆమెకు అందజేశారు.విలువైన తన బ్యాగును తనకు అప్పగించడంతో ఆమెపోలీసులకు, ఆటావాలాకు కృతజ్ఞతలు.

# ప్రతి విద్యార్థిని చట్టాల గురించి తెలుసుకోవాలి

**- చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యం**
**- కౌతాళం సీఐ అశోక్‌కుమార్**



**కౌతాళం, మార్చి02, ప్రభాతవార్త;** ప్రతి విద్యార్థినీ మహిళా చట్టాల గురించి తెలుసుకోవాలని కౌతాళం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్ అన్నారు. ఈనెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం కౌతాళంలోని కస్తూర్బా పాఠశాలలో బాలికలు ఎదుర్కొనే సమస్యలు, వాటికి పొందాల్సిన రక్షణపై సీఐ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ బాలికలను ఎవరైనా లైంగికంగా వేధించినా, ఈవ్‌టీజింగ్‌కు పాల్పడినా అలాంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. బాలికల పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించినా కేసులు నమోదు చేసి శిక్షించడం జరుగుతుందన్నారు. విద్యార్థినీలు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని చెప్పారు. విద్యార్థినీలకు ఏవైనా సమస్యలు ఉంటే ధైర్యంగా పోలీసులకు గానీ లేదా ప్రిన్సిపాల్‌కు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీలు, కానిస్టేబుళ్లు నారాయణ, నాగరాజు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# జిల్లాలో మార్కెట్ కమిటి ద్వారా రోజుకు రూ 15లక్షల రెవెన్యు-జిల్లా ఏడియం



**నంద్యాల, మార్చి 2,ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న మార్కెట్ కమిటి ద్వారా రోజుకు రూ 15లక్షల రాబడి వస్తుందని జిల్లా మార్కె ట్ కమిటి ఏడియం అబ్దుల్ రహామాన్ చెప్పారు. అదివారము అయన ప్రబాతవార్తప్రతినిదితో మాట్లాడుతూ నంద్యాల జిల్లా 8 మార్కెట్ కమిటిలు ఉన్నాయని చెప్పారు. వీటిని ద్వారాసెస్ సీజన్‌లో ప్రతి రోజు రూ15లక్షలు, అన్ సీజన్‌లో రూ 6లక్షల దాకా వస్తుందని ఎడియం చెప్పారు. ఈ 8మార్కెటక కమిటిలో ఉన్న గేడౌన్ ద్వారా కూడా నెలకు8.61లక్షలు వసూలు అవుతుందని అయన చెప్పారు. జిల్లాలో ఉన్న 8 మార్కెట్‌లో నంద్యాలలో 10షాపులు డోన్ 5షాపులు ఉన్నాయని చెప్పారు.గతంలో రైతు బంద్ పథకము ద్వారా రైతుల దాన్యము గోడౌనలో నిల్వ ఉంచుకుని వాటిని లోను అందించేవారు కదాఅపథకము ఇపుడు కొనసాగు తుందా అన్న వార్త ప్రశ్నకు ఎడియం బదులుగా 2019 నుండి అ పథకము రద్దు చేశారని చెప్పారు. రైతులు మార్కెట్ కమటిలో దాన్యము నిల్ల ఉంచుకుంటే బస్తాకు నెలకురూ 2రూపాయలు బాడుగ, రూ 1రూపాయ ఇన్సు రెన్సు చెల్లించాలి కాని ఎలాంటి రుణ ఇవ్వరని చెప్పారు. 2019 నుండి రైతులు దాచుకుర్న సరుకుకు రుణ సౌకర్యము ఎత్తి వేయడముతో పాటు బిల్లులు ఇవ్వడము లేదని చెప్పారు. మార్కెట్ కమిటి చైర్మన్ నియమాపకము గురించి ప్రశ్నించగా ప్రభుత్వం అదేశాల ప్రకారము రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి అయిందని ఇందులో బిసిలకు 35శాతము, యస్సిలకు 15శాతము యస్‌టిలకు 6శాతముఎసిలకు 50శాతము రిజర్వేషన్ ప్రక్రియ చేపట్టామని చెప్పారు. అందులో బాగంగా నంద్యాల ఎసి ఉమన్, అళ్లగడ్డ ఎస్సి జనరల్,డోన్ బిసి ఉమన్, నందికోట్కూరు ఎసి జనరల్, అత్మకూరు ఎసి జనరల్, బనగానపల్లె ఎసి జనరల్, పాణ్యం బిసి ఉమన్ కోవెలకుంట్ల ఎసి జనరల్ కేటాయించామని చెప్పారు.కోవెలకుంట్ల రిజర్వేషన్ ప్రక్రియ మారిందనే వాదన ఉందని ప్రశ్నించగా మాకుఇప్పటి వరకు ఎలాంటి సమాచారము లేదని ప్రస్తుతానికి ఎసి జనరల్‌గనే ఉందని వస్తే చెప్పలేమని ఎడియం స్పష్టము చేశారు

# గడివేములలో బైపాస్ నిర్మాణానికి రూ.2 కోట్లు నిధులు మంజూరు

**- కూటమి ప్రభుత్వానికి, ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, గౌరు వెంకటరెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన మండల కన్వీనర్**



**గడివేముల, మార్చి02, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలో ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి బైపాస్ నిర్మాణం కోసం రూ.2 కోట్లు నిధులు మంజూరయ్యాయని, రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 92 ద్వారా నిధులను విడుదల చేయడం జరిగిందని టీడీపీ పార్టీ గడివేముల మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన మాటప్రకారం గడివేములలో బైపాస్ నిర్మాణానికి ఎన్‌డీయే ప్రభుత్వం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, నందికొట్కూరు ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డిల కృషితో బైపాస్ నిర్మాణం కోసం రూ.2 కోట్లు నిధులు మంజూరయ్యాయన్నారు. నిధులు మంజూరు కావడానికి కృషి చేసిన కూటమి ప్రభుత్వానికి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డికి, గౌరు వెంకటరెడ్డికి గడివేముల గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన చెప్పారు. అదేవిధంగా అలగనూరు రిజర్వాయర్ మరమ్మతు పనులు కూడా పూర్తి చేసి రిజర్వాయర్‌ను త్వరలోనే అందుబాటులోకి తెస్తామని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం టీడీపీ కూటమి ప్రభుత్వం సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పక నెరవేరుస్తుందన్నారు.

# ప్రతీ కార్యకర్తకు.. బిజెపి అండగా ఉంటుంది



**ఆదోని మార్చ్ 2 ప్రభాతవార్త :** బిజెపి పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని నెల రోజుల క్రిందట భరత్ నగర్ కు సంబంధించిన బిజెపి మహిళా కార్యకర్త ఉష యొక్క భర్త గణేష్ గారు అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి మహిళా నాయకురాలు కౌన్సిలర్ లలితమ్మ ఆధ్వర్యంలో ఈ రోజు భరత్ నగర్ కు వెళ్లి బిజెపి మహిళా కార్యకర్త ఉషకి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి ఆదూరి విజయ్ కృష్ణ మరియు కౌన్సిలర్ లలితమ్మ మాట్లాడుతూ ప్రతి బిజెపి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని, ఆదోని శాసనసభ్యులు డాక్టర్ పార్థసారధి భరోసాగా ఉంటారని తెలిపారు. ఉష పిల్లలకు చదువుల విషయంలో తమ వంతుగా తోడ్పాటు అందిస్తామని అన్నారు, బిజెపి నాయకులు ఎల్లవేళలా చిట్టచివరి కార్యకర్తకు సైతం అందుబాటులో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మధుసూదన్ శర్మ, కళ్ళు పోతుల సురేష్, బిజెవైఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి శ్రీనివాస్ ఆచారి, వాల్మీకి సాయి ప్రసాద్, శ్రీకాంత్, మహేష్ నాయక్, నాగేష్, అంజయ్ కుమార్, జిందే ప్రకాష్, జాఫర్, వినయ్, లక్ష్మీనారాయణ, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెడిమేడ్ దుకాణాల అద్దెలు తగ్గించి వ్యాపారులను ఆదుకోవాలి

**- రెడిమేడ్ దుకాణాల యజమానులు**



**నంద్యాల, మార్చి 2, ప్రభాతవార్త ప్రతినిధి**

రెడిమేడ్ దుకాణాల అద్దెలు తగ్గించి వ్యాపారులను ఆదుకుని ఇబ్బందులు తొలగించాలని రెడిమేడ్ దుకాణాల యజమానుల అసోసియేషన్ అధ్యక్షులు గద్వాలనరసింహరాజు, ఉపాధ్యక్షులు వెంకటేష్, కార్యదర్శి శేఖరప్ప, కోశాధికారి జోరావర్‌సింగ్, కమిటీ సభ్యులు వినయ్, సత్యంరెడ్డి, ఆదినారాయణ, రియాజ్, స్థానిక రెడిమేడ్ వ్యాపారులు కోరుతునా న్నరు. ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ షాపింగ్‌మాల్స్, ఆన్‌లైన్ వ్యాపారాల వల్ల రెడిమేడ్ దుకాణాలు బాగా దెబ్బతిని వ్యాపారాలు లేకపోవడంతో బాడుగలు చెల్లించలేక పోతున్నామని వాపోయారు. ప్రజలు స్థానిక వ్యాపారులను ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కరోనా సమయంలో ప్రాణాలను లెక్కచేయకుండ పండుగలకు, పెళ్ళిళ్లకు దుకాణాలు తెరిచి బట్టలు అందించామన్నారు. మారిన పరిస్థితుల కారణంగా సుమారు40నుంచి 50 రెడిమేడ్ దుకాణాలు మూతపడే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేవారు. ప్రజలు, వినియోగదారులు రెడిమేడ్ దుకాణాలను ఆదిరించాలన్నారు. తక్కువ ధర, నాణ్యతగల బట్టలను తెచ్చి విక్రయిస్తున్నామన్నారు. భవన యజమానులు బాడుగలు తగ్గించి మానవత్వాన్ని చాటుకుని రెడిమేడ్ దుకాణదారులకు అండగా నిలవాలని వారు కోరుతున్నారు.

# కొత్తూరు సన్నిధిలో పూజలు ..

**పాణ్యం మార్చి,02, ప్రభాతవార్త :** ఉన్నతాధికాలకు తీర్థప్రసాద లభిస్తున్న అర్చకులు పాణ్యం మండలంలోని కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో ఆదివారం కర్నూలు నంద్యాల ఉమ్మడి జిల్లాల విజిలెన్స్ ఎస్పి చౌడేశ్వరి గుంటూరు జిల్లా అడిషనల్ ఎస్పీ వర్ణ రెడ్డి పూజ నిర్వహించినట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి రామకృష్ణ తెలిపారు వీరికి ఆలయ సిబ్బంది అర్చకులు స్వాగతం పలికారు సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి నాగలింగేశ్వర స్వామివార్లకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఐ నరేంద్రరెడ్డి ఎస్ఐ రఫీ పూజారులు సురేష్ శర్మ నారాయణ శర్మ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు



# ఎస్ ఆర్ డి లో ఉన్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి



**ఆదోని మార్చ్ 2 ప్రభాతవార్త :** ఎస్ ఆర్ డి లో ఉన్న ఉద్యోగులను పి ఆర్ మరియు ఆర్డీలో విలీనం చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా రెగ్యులర్ చేయాలని ఎన్‌ఆర్‌ఈజీఎస్ టీ ఎ ఎస్ జిల్లా ప్రెసిడెంట్ తిరుమలేష్ మంత్రి నారా లోకేష్ కు శనివారం వినతి పత్రాన్ని అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,మంత్రి నారా లోకేష్ మంత్రాలయం రాఘవేంద్ర స్వామిని దర్శించుకోవడానికి వచ్చిన పర్యటన లో భాగంగా ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఉద్యోగుల సమస్యల పైన, మంత్రి లోకేష్ కు హెలిపాడ్ దగ్గర స్వయంగా నేనుయూనియన్ అధ్యక్షులు తిరుమలేష్,, గేట్ దగ్గర మల్లికార్జున ఆనంద్, చిన్న నాగన్న అందరూ 3 లెటర్ పాడ్స్ అందజేయడం జరిగింది నేను స్వయంగా మినిస్టర్ తో దాదాపుగా 2 నిముషాలు మాట్లాడటం జరిగింది. మా నోటీసు లో కోరుకున్న సమస్యలను తప్పుకుండా చేస్తాం అన్నారు.త్వరలో మంచి జరుగుతుంది అని తెలియజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మంత్రాలయం. ఎమ్మిగనూరు, ఆదోని మండలాల టీఏలు తదితరులు పాల్గొన్నారు

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

**: చిప్పగిరి ఎస్సై సతీష్ కుమార్**



**చిప్పగిరి, మార్చి,02, ప్రభాతవార్త:** మహిళలు విద్యా రాజకీయ అభివృద్ధి అన్ని రంగాలలో రాణించాలని చిప్పగిరి ఎస్సై సతీష్ కుమార్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రమైన చిప్పగిరి సీయోను ప్రార్థన మందిరంలో చిప్పగిరి ఎస్సై మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మహిళలకు ఈ అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మార్చి 8 న మహిళా దినోత్సవం పెద్ద ఎత్తున నిర్వహించబడుతుందన్నారు. మహిళలు విద్యార్థులు తదితరులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. మహిళల అభివృద్ధి ఎదుగుదలకు ఉచిత మెడికల్ క్యాంపు త్వరలో ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఖాదర్ బాషా, పోలీసులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్ చిప్పగిరి చర్చిలో మాట్లాడుతున్న ఎస్ఐ సతీష్ కుమార్

# ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

**కర్నూలు విద్య, మార్చి 2, ప్రభాతవార్త:** స్థానిక క్లస్టర్ యూనివర్శిటి పరిధిలో ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో జవహర్ నాలెడ్జ్ సెంటర్ (జెకెసి) ఆధ్వర్యంలో ఈనెల 3వ తేది ఐసిఐసిఐ బ్యాంకు వారు డిగ్రీ/పిజి పూర్తిచేసిన 26 సంవత్సరాల లోపు అభ్యర్థులకు రిలేషన్‌షిప్ మేనేజర్ ఉద్యోగాల కొరకు జాబ్ మేళాను నిర్వహిస్తున్నారు. అసక్తిగల అభ్యర్థులు తమ బయోడెటాను, మార్కుల జాబితా, అధార్ కార్డులతో బి క్యాంపులో కళాశాలలో ఉదయం 10 గంటలకు హాజరుకావాలని ప్రిన్సిపాల్ ఎం ఇందిరాశాంతి మరియు జెకెసి సమన్వయకర్త డా.ఎం మాదన్న ఒక ప్రకటనలోతెలిపారు. వివరాలకు 8433574135 సెల్‌ఫోన్ నంబర్‌ను సంప్రదించాలన్నారు.

# ఆ నలుగురు సేవా స్ఫూర్తిదాయకం - మ్యాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

**- బేతంచెర్లలో ఆ నలుగురు స్వచ్ఛంద సేవా సంస్థ పేరిట అనాథ మృతదేహాలకు అంత్యక్రియలు**
**- ఆ నలుగురు స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులను అభినందించి సత్కరించిన బీసీ రాజారెడ్డి**



**బనగానపల్లెరూరల్, మార్చి2, ప్రభాతవార్త:** ఆ నలుగురు స్వచ్ఛంద సేవా సంస్థ పేరిట చేస్తున్న సేవలు పలువురికి స్ఫూర్తిదాయకం కావాలని బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. ఈ మేరకు బేతంచెర్ల పట్టణానికి చెందిన వన్నూరు బాషా ఆ నలుగురు స్వచ్ఛంద సేవా సంస్థను నెలకొల్పి సొంత ఖర్చులతో అనాథ మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహిస్తుంటారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి సేవా సంస్థ సభ్యులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో వారికి సన్మానం ఏర్పాటు చేశారు. ఆదివారం ఉదయం పట్టణంలోని స్థానిక బీసీ గుర్రెడ్డి కాంప్లెక్స్‌లో గల బీసీ రాజారెడ్డి కార్యాలయం నందు ఆ నలుగురు స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు వన్నూరు బాషా, సభ్యులకు శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అలాగే ఆ నలుగురు స్వచ్ఛంద సేవా సంస్థకు చేదోడుగా ఉండాలనే సద్దుదేశ్యంతోనే రూ.25వేలు ఆర్థిక సహాయాన్ని వన్నూరు బాషాకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ వన్నూరు బాషా చేస్తున్న సేవలు ఆదర్శంగా తీసుకుని పలువురు స్వచ్ఛందంగా ప్రజలకు సేవ చేసేందుకు అడుగులు వేయాలన్నారు. వన్నూరు బాషా గత 2017లో ఆ నలుగురు స్వచ్ఛంద సేవా సంస్థను స్థాపించి ఇప్పటి వరకు దాదాపు వందకు పైగా అనాథ మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించడం ఎంతో గొప్ప కార్యక్రమన్నారు. స్థానికులు, పోలీసులుగాని అనాథ మృతదేహాల గురించి సమాచారం ఇచ్చిన వెంటనే వన్నూరు బాషా స్పందించి అనాథ మృతదేహాలకు అంత్యక్రియలు చేస్తారని, అలాంటి గొప్ప సేవ కార్యక్రమం చేస్తున్నవారిని ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. మూఢనమ్మకాలతో చాలా మంది మృతదేహం ఎదురు వస్తున్నా పక్కకు తప్పుకుంటారని, అలాంటిది నా అనేవారులేని అనాథలు మరణిస్తే వారికి ఒక కుటుంబ సభ్యుడిగా సాంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు చేస్తున్న వన్నూరు బాషాను బీసీ రాజారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ప్రస్తుత కంప్యూటర్ యుగంలో మానవ సంబంధాలు రోజు రోజుకు కనుమరుగవుతున్నాయని బీసీ రాజారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సొంత కుటుంబీకులే ఆపద సమయంలో ఆదుకోవడానికి ముందుకురాని కాలంలో మనం జీవిస్తున్నమన్నారు. వన్నూరు బాషా లాంటి వ్యక్తులు అనాథ మృతదేహాలకు సొంత ఖర్చులతో అంత్యక్రియలు నిర్వహించడం అభినందనీయమన్నారు. వారి సేవలను గుర్తించి అండగా నిలవాలని బీసీ రాజారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నుసి విష్ణువర్ధన్‌రెడ్డి, గడ్డం నాగేశ్వరరెడ్డి, రామసుబ్బారెడ్డి, కార్పెంటర్ షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.